## జాతీయ సమైఖ్యత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

16లో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 14, సెప్టెంబర్, 2022 | 16 పేజీలు




# మళ్ళీ పెరిగిన గోదావరి

- వరదలకు నీట మునుగుతున్న పంటపొలాలు
- 10ఎకరాల్లో మిర్చితోట మునక
- అప్పుడు వరి - ఇప్పుడు మిరప
- రైతుల్లో ఆందోళన
- వ్యవసాయంపై పెరుగుతున్న పెట్టుబడి



మంగపేట, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఈసంవత్సరం వర్షాకాలం మొదలైన నాటి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి పొంగి పొర్లుతుంది. లోతట్టు ప్రాంతాలు, ఇండ్లు జలమయ మయ్యాయి. పంట పొలాలు నీట మునగగా ముందుగా పోసుకున్న వరి నార్లు

వివరాలు 2 లో..

## గుట్టలను మింగేస్తున్న
# గులాబీ లీడర్లు

### భూ ఆక్రమణలు భారీ పేలుళ్లపై ప్రశ్నిస్తే బెదిరింపులే....?

### యజమానులంతా అధికార పార్టీ ఎమ్మెల్యేల బినామిలేనా..?



2 లో..

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ప్రజలను కాపాడాల్సిన పాలకులు, ప్రజా ప్రతినిధులు వారి భీనామీల ద్వారా కంచే చేను మేసిన చందంగా అక్రమ వ్యాపారాలకు పాల్పడుతూ క్రషర్స్ గ్యాంగ్‌స్టర్స్‌ను ప్రోత్సహిస్తూ అక్రమ క్రషర్స్ క్వారీ వ్యాపారంతో ప్రభుత్వ గుట్టలను మింగేస్తున్నప్పటికి రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు అటు కన్నెత్తి చూడని వైనం. రైతుల పచ్చని పంట పొలాలపై అక్రమ క్వారీ క్రషర్స్ డస్ట్‌తో పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గి గత కొన్ని సంవత్సరాలుగా అన్నదాతలు అందోళను పడుతున్నప్పటికి క్రషర్స్ క్వారీ పరిసర ప్రాంతాల రైతులు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేస్తే రైతులపై క్రషర్స్ గ్యాంగ్ స్టర్స్ బెరింపులకు పాల్పడిన సంఘటనలు కోకొల్లలని చెప్పవచ్చు. హన్మకొండ జిల్లాలోని శాయంపేట, ఆత్మకూరు, దామెర మండలాల పరిధిలో






## ఉన్నత లక్ష్యాలతో విద్యను కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ శశాంక



16లో...

మహబూబాబాద్‌రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఉన్నత లక్ష్యాల సాధనే ధ్యేయంగా కస్తూర్బా గురుకులం బాలికలు తమ విద్యను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. మహబూబాబాద్‌లోని










# మళ్ళీ పెరిగిన గోదావరి

(మొదటి పేజీ తరువాయి..)

వరదకు, మునగగా సామవారం మధ్యాహ్నం నుండి క్రమంగా గోదావరి పేరుగుతుండటంతో మంగపేట మండలంలో సుమారు 10ఎకరాలకు పైగా మిరప తోటలు వరదలకు మునిగి పోయాయి. కమలాపురం నుండి రాంనగర్, రామన్నగూడెం, ఏటూర్‌నాగారంకు రాక పోకలు బంద్ కావడంతో మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ సారి వరదలు వచ్చిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎగువన కురుస్తున్న బారీ వర్షాలకు మంగపేట మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి ఇదే మొదటి సారి అంటే పొరపాటే ఇది నాలుగో సారి కావడంతో రైతులు ఆంధోళన చెందుతున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం సాయంత్రం వరకు గోదావరి వేగంగా పెరిగింది. సాయంత్రం నుండి గోదావరి క్రమేనా తగ్గు మొఖం పట్టింది. ఇప్పటికే మంగపేట మండలంలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న మిరప మొక్కలు నాటిన తోటలు, వరి వరద నీటికి నీట మునిగాయి. పంటలపై రైతులు ఇప్పటికే బారీగా పెట్టుబడి పెట్టారు. ఈసంవత్సరం వర్షాకాలం ప్రారంభం నుండి వ్యవసాయానికి వ్యతిరేకంగా పరిస్థితులు మారుతున్నాయని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. కమలాపురం ఇంటెక్వెల్ సమీపంలో ఉన్న రైతు పానుగంటి రమణయ్యకు చెందిన ఎకరంన్నర మెట్ట భూమిని కౌలుకు తీసుకున్న మ్కొలు నాటారు. దానిలో సుమారు ఎకరం వరకు వరదకు నీట మునిగాయి ఇప్పటికే రూపాయలు 50వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈవిధంగా అయితే రైతులు అప్పులపాలై ఆత్మ హత్యలు చేకోల్సిందేనని ఆయన అన్నారు. వరదకు మునిగిన తోట మళ్ళీ దున్ని మొక్కలు పెట్టాలంటే ఇప్పుడు మళ్ళీ నారు పోసుకుంటే దిగుబడులు తగ్గి నష్టం వస్తుందని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేక సార్లు అసంపూర్తిగా ఉన్న కరకట్ట నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నా అధికారులు, నాయకులు పట్టించు కోవడం లేదని, ప్రతీ సారి వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలపడం నాయకులకు పరపాటిగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మంగపేట మడంలంలోని అసంపూర్తిగా ఉన్న కరకట్టను పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గుట్టలను మింగేస్తున్న గులాబీ లీడర్లు

(మొదటి పేజీ తరువాయి..)

పదికి పైగా క్రషర్స్ ఉండగా ఆ క్రషర్స్ క్వారీలన్ని అధికార పార్టీకి చెందిన ముచ్చటగా మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యే భినామీలే అని పరిసర ప్రాంతాల ప్రజలు యువకులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా శ్రీసాయిదత్త స్టోన్ క్రషర్స్, శ్రీవెంకటేశ్వర స్టోన్ క్రషర్స్, అభిరామ్ స్టోన్ క్రషర్స్, ఈఎస్ఎస్ స్టోన్ క్రషర్స్, బాలాజీ స్టోన్ క్రషర్స్, సాయిరామ్ స్టోన్ క్రషర్స్, సాయిద్త స్టోన్స్ క్రషర్స్ యాజమాన్యాలు గత పది పదిహేను సంవత్సరాల నుండి క్వారీ వ్యాపారం పేరుతో అసైన్డ్ భూములలోని గుట్టల్లో పాగా వేసి ప్రభుత్వ నిబంధనలకు పాతర వేసి మోతాదుకు మించి భారీ పేలుళ్లకు పాల్పడటంతో శబ్ధకాలుష్యంతో పాటు వాతావరణ కాలుష్యంతో పర్యావరణానికే ముప్పు వాటిల్లుతున్నప్పటికి దీనిపై అనేకమార్లు జిల్లా కలెక్టర్లకు సైతం రైతులు, యువజన సంఘాలు పరిసర ప్రాంతాలలోని ఆయా ఇండ్ల యజమానులు వారి ఇండ్లు బీటలు బారుతున్నాయని రెవిన్యూ అధికారులకు జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నా వారి మొర ఆలకించిన నాధుడే లేదని ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. రైతులను, ప్రజలను ప్రభాతవార్త వివరణ కోరగా కొందరు నిజాలు చెప్పడానికి జంకుతున్నారంటే వీరి వెనుకాల రాజకీయ ఆర్థిక, అంగ బలం హస్తం ఉన్నట్లు పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు జంప్ అయి తమ అక్రమ వ్యాపారాలను కాపాడుకోవడానికి ప్రజాప్రతినిధుల అవతారం ఎత్తి అక్రమ వ్యాపారులు నిరాటంకంగా కొనసాగిస్తున్న సదరు ప్రజాప్రతినిధుల వ్యాపార భూదందాలపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు సైతం నిమ్మకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

## భారీ పేళ్లతో పచ్చని పంటపొలాలు, వ్యవసాయ భావులు దెబ్బతింటున్నాయి...

## పున్నం మహేందర్‌రెడ్డి, మాందారిపేట రైతు



మోతాదుకు మించి గుట్టలను క్రషర్స్ యజమానులు పేలుళ్లకు పాల్పడుతుండటంతో తమ పంట చేల్లు దెబ్బతింటున్నాయని సర్వే నెంబర్ 25/2ఆలో తమకు 20 ఎకరాల వరకు పట్టా భూమి ఉందని, రెండు వ్యవసాయ భావులు సైతం ఉన్నాయని కూలీలను తీసుకొని వచ్చి పొద్దంతా పని చేయాలన్నా బాంబ్‌బ్లాస్టింగ్‌తో తమపై ఎటునుంచి ఏరాయి వస్తుందో అన్న భయంతో ఆందోళన చెందాల్సి వస్తుందని మాందారిపేట రైతు పున్నం మహేందర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. భారీ శబ్ధాలతో తమ రెండు వ్యవసాయ బావులు దెబ్బతిన్నాయని, దిగుబడి కూడా తగ్గిపోతుందని రైతు మహేందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అక్రమ పేలుళ్లపై చర్యలు గైకొనాలని రైతు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## భారీ పేలుళ్లపై అక్రమాలపై అధికారులు వెంటనే స్పందించాలి....

## ఫెరోస్టూడెంట్ యూనియన్ హన్మకొండ జిల్లా నాయకులు మరపెల్లి మనోజ్, శాయంపేట

అక్రమ క్వారీలపై గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లిన అధికారులు యజమానులపై చర్యలు తీసుకోవడం లేదని లాభార్జనే ద్యేయంగా వ్యాపారం ముసుగులో అసైన్డ్ భూములను సైతం కాజేస్తున్నారని ఫెరో స్టూడెంట్ మన్మకొండ జిల్లా నాయకులు శాయంపేట నివాసి మరపెల్లి మనోజ్ ఆరోపించారు.



అధికారులు వెంటనే స్పందించి అక్రమదందాను ఆపాలని అక్రమ క్రషర్స్ యజమానులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మారపల్లి మనోజ్ డిమాండ్ చేశారు.

## సహజవనరులను, చెరువులను కాపాడాలి....

## నిమ్మల ముత్తయ్యనీరడి, మాందారిపేట(సహరాపూర్)



అక్రమ క్వారీ క్రషర్స్ పరిసర ప్రాంతాల్లో ముదిరాజ్‌లు చేపలు పెంచుకునే మూడు చెరువులు ఉన్నాయని కల్లుకుంట చెరువు, తురుకకుంట చెరువు, అల్లవారికుక్క చెరువు, పుల్లయ్యకుంటచెరువులు ఉన్నాయని ఈ చెరువులలో చేపపిల్లలను పోసి వాటిపైనే ఎన్నో ముదిరాజ్ కులస్తులు కుటుంబాలు ఉన్నట్లు మాందారిపూట సహారాపూర్ గ్రామ వాసి నిమ్మల ముత్తయ్య తెలిపారు. కాగా భారీ శబ్ధాలకు పేలుళ్లకు క్రషర్స్ డస్ట్‌తో చెరవులలో పెరగాల్సిన చేపపిల్లలు సరిగ్గా పెరగడం లేదని చెరువు సంపదను సైతం సదరు క్రషర్ యజమానులు కొల్లగొడుతున్నారని శబ్ధాలకు చేపపిల్లలు సైతం మృత్యువాత పడుతున్నట్లు నిమ్మల ముత్తయ్య తెలిపారు. కాగా ఆయా చెరువుల్లో పోసిన చేపల కాపలకు పోదామంటూ భారీ పేలుళ్లతో రాళ్లు వచ్చి మీద పడుతాయని భయాందోళనలో చేపల పెంపకం దారులు ఉన్నట్లు ఆయన తెలిపారు.





# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13:





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జీ.వెంకటేశ్వరరెడ్డి కలిశారు. ఇటీవల మణుగూరు ఏరియా జీఎంగా బాధ్యతుల చేపట్టిన వెంకటేశ్వరరెడ్డి మర్యాధపూర్వకంగా జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో ఏరియాలో చేపడుతున్న పనుల కార్యక్రమాల వివరాలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా ఎస్పిని కూడా కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, సీనియర్ ఎస్టేట్ అధికారి ఉషాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థికి బంగారుపతకం



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:

ఈ నెల 10,11 తేదీల్లో విజయవాడచెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌతిండియా ట్రైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో త్రివేణి కొత్తగూడెం విద్యార్థి ప్రతిభ కనపర్చారు. అండర్ 13 కలర్‌బెల్టు విభాగంలో కే.శ్రీరాం ఉత్తమ ప్రతిభ కనపర్చి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్‌వై వీసురేష్‌లు అభినందించారు.

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**ఈ నెల 16న మణుగూరులో 15వేల మందితో భారీ ర్యాలీ**

**మణుగూరు మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13ః



ఈ నెల 16 నుండి 18 వరకు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో జాతీయ సమైక్యత వజ్రోత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 16న పినపాక నియోజకవర్గం కేంద్రంలో 15 వేల మందితో జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రతి వార్డు నుంచి అన్ని వర్గాల ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రాతినిధ్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు పంపిణీ

గోవిందరావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహి ళలకు, వికలాంగులకు, నూత నంగా మంజూరు చేసినటువంటి పింఛను ధృవీకరణ పత్రాలను మండల పరిధిలోని చల్వాయి గ్రామ ంలో మంగళవారం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామ కార్యదర్శి భారతి, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు నాం పూర్ణ చందర్, మోడల్ స్కూల్ చైర్మన్ సంతోష్, రైతు కో ఆర్డినేటర్ బొల్లం ప్రసాద్, ఉపాధ్యక్షులు కొంపెల్లి కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గుండె శ్యామ్, బొడితే రఘు, మద్దెల అయిలుమల్లు, వెంకన్న పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

జనగామ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



డీసీఎం-కారు ఢీకొన్న సంఘటనలో తృటిలో పెనుప్రమాదం తప్పింది. ఈఘటన జనగామ కూడలిలో మంగళవారం చోటుచేసుకుంది. ఈఘటనపై స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి హన్మకొండ వెళ్లుతున్న కారును సిద్దిపేట రోడ్డునుంచి సూర్యాపేట రోడ్డుకు వెళ్లుతున్న డీసీఎం ఢీకొని వెళ్లిపోయింది. కారులో ఉన్న వ్యక్తి చాకచక్యంగా డ్రైవింగ్‌చేయడంతో ఈప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడం విశేషం. కాగా, కారు డ్రైవర్ వివరాలు, డీసీఎం వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇప్పగూడెంలో భర్తకొట్టడంతో వార్డుసభ్యురాలు మృతి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో 7వ వార్డు సభ్యురాలు లింగనబోయిన సరిత, భర్త యాదగిరి మధ్య పన్నెండురోజుల క్రితం గొడవ జరగడంతో ఆవేశంలో భర్త యాదగిరి సరితను కొట్టడం జరిగింది. ఈక్రమంలో తీవ్రగాయాలపాలైన సరిత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. సరిత కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త యాదగిరిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఇప్పగూడెం గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ జక్కుల పరుశరాములు, ఉపసర్పంచ్ పోకల లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డుసభ్యులు, జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరబోయిన కరుణాకర్, కారోబార్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మందపురం కవిత, ఎల్లగౌడ్‌లు సరిత మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## చాకలి ఐలమ్మకు, సర్దార్ వల్లబాయ్ పటేల్‌లకు బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం సైనిక చర్య ద్వారా తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర నాయకులు సాంబారి ప్రభాకర్, బిజెపి, బిజెవైఎం నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, దొనికెల నవీన్, మిట్టపల్లి సాయికుమార్, అల్లె మనోజ్, బత్తిని శంకర్‌గౌడ్, యాదగిరి బాబు, బొడ్ల నాగేష్, మద్దెల లావణ్య, బండారి రవి, తోట ప్రసాద్, వెంకటేష్, ఆర్మూర్ రంజిత్, మండలాధ్యక్షుడు పీసు రాజేందర్, రఘు, గౌతమ్, శ్రీకాంత్, కృష్ణమాచారి, శ్రీనివాస్, అనిల్, దేవరాజంలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతి పరిశీలన

### సామార్థ్యాల ఆధారంగా బోధన చేయాలి

### ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం

వెంకటాపూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పెండా ్యల సలేంద్రం మంగళవారం సాయంత్రం విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. 5 వ తరగతి, 3వ తరగతి విద్యార్థులను ఇంగ్లీషును చదివించగా వారు ధారాళంగా చదివారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామార్థ్యాల ఆధారంగా బోధన చేయాలని తెలిపారు. తొలిమెట్టు ఆధారంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టుల్లో ఉత్తమ బోధన చేసి వారి ప్రగతికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. కాగా విద్యార్థులకు నిత్యం బోధన చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, కొంపల్లి జమున, పోలు లావణ ్య విద్యార్థినీ విదా ్యర్థులు ఉన్నారు.

## జయశంకర్ జిల్లా వాసి ఆత్మహత్య

వెంకటాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నారాయణగిరిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఓ రైతుకు చెందిన పత్తిచేనులో జయశంకర్ జిల్లా కాటారం మండలం ధర్మసాగర్ కొత్తపల్లి గ్రామానికి చెందిన సంగెం లచ్చయ్య పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎస్.కె తాజొద్దిన్ తెలిపారు. గణపురం నుండి పాలంపేట వైపు వెళ్లే మార్గంలో సిమెంట్ బ్రిక్స్ సమీపంలోని పత్తి చేనులో మృతదేహంతో పాటు పక్కన పురుగుల మందు డబ్బా ఉండటంతో ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చునని ఆయన తెలిపారు. వృద్ధుడి ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని, మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

### సంస్కృతిని కాపాడేందుకే

## యువతకు పోటీలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



గ్రామంలో వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని, అలా నిర్వహించి ఆదర్శంగా నిలిచిన గణేష్‌మండప నిర్వహకులకు బహుమతులు అందజేస్తామని తెలుపుతూ మండలంలోని ఎర్దండి గ్రామంలో టిఆర్ఎస్ యువనాయకుడు సంజయ ్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం వినాయక నవరాత్రుల నిర్వహణ పోటీలు నిర్వహించారు. కాగా పోటీలలో ప్రథమ బహుమతిగా గత 5స ం.లుగా మట్టిగణపతి పెడుతూ ఆదర్శంగా నిలిచిన డైనమిక్ యూత్‌కి, ద్వితీయ బహుమతిని మంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఐకమత్యానికి సూచికగా నిలిచిన యంగ్‌స్టార్ యూత్‌కి, తృతీయ బహుమతిని ప్రతిరోజు భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రులు క్రమశిక్షణతో మెదిలిని గంగపుత్ర యూత్‌కి అలాగే భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించిన విశ్వబ్రహ్మణ సంఘంకు ప్రోత్సాహక బహుమతిలకు ఎంపిక చేసి గ్రామంలోని ప్రముఖులు, గ్రామాభివృద్ధి కమిటి, గ్రామ ప్రజాప్రతినిధులు, విడిసి ప్రతినిధుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బట్టు శేఖర్, గ్రామ కార్యదర్శి మనోజ్, నాయకులు, కల్లెడ గంగాధర్, దాసరి రాజన్న, అనిల్, సురేష్, రాజు, సంతోష్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మూడు పాడి గేదెలు మృతి

### -రూ. 2లక్షల మేర నష్టం

చిట్యాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులకు చెందిన పాడి గేదెలు మంగళవారం మృతి చెందాయి. గ్రామస్థులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామా నికి చెందిన పువ్వాటి సాంభశివరావు అనే రైతుకు చెందిన రెండు పాడి గేదెలు, అదే గ్రామానికి చెందిన కొర్లకుంట నారాయణకు చెందిన పాడి గేదెలు గ్రామ శివారులో మేతకోసం వెళ్లగా అక్కడ తెగిపడిన విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మూడు పాడి గేదెలు మృతి చెందినట్లు తెలిపారు. వీటి విలువ రూ.2లోలు ఉంటుందని బాధితులు తెలిపారు. ట్రాన్స్‌కో అధికారులకు పలుమార్లు విన్నవించినా విద్యుత్ తీగలను తొలగించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి పాడి గేదెలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అదృశ్యమైన వ్యక్తి ములుగు జిల్లాలో మృతి

కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధర్మ సాగర్ (కొత్తపల్లె) గ్రామానికి చెందిన సంగం లచ్చయ్య (50) అనే వ్యక్తి ఈమధ్య కాలంలో అదృశ్యమైనట్లు పలువురు తెలిపారు. కాగా ములుగు జిల్లా వెలు తుర్లపల్లి గ్రామ సమీపంలో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తెలుస్తోంది. కాగా లచ్చయ్య మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## గుట్కా ప్యాకెట్ల పట్టివేత

జఫర్‌గడ్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:




మండలకేంద్రంలోని పలుషాపుల్లో ఆకస్మిక తనిఖీలలో భాగంగా బజ్జూరి రమేష్, బజ్జూరి రాజుల షాపులను తనిఖీ చేయగా గుట్కాప్యాకెట్లు దొరకడంతో కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పలు కిరాణా దుకాణాల్లో తనిఖీ చేయగా రాజు, రమేష్ ఇందులో 15వేల విలువగల గుట్కాప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మండలపరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధిత పదార్థాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది యాకూబ్‌రెడ్డి,సదయ్య, యాదయ్య, కృష్ణంరాజు, రవీందర పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:

మండల ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాటి దినకర్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం బస్సు సర్వీసును ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతి నిధులు కంచర్ల, మద్దిమల్ల, అడవిపదిర గ్రామాలకు సర్వీసును నడపాలన్న వినతితో డీపో మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బోయిని రవి, నాయకులు శ్రీనివాస్, భాస్కర్, శ్రీరాంనాయక్, రమేష్, సత్తయ్య, కర్ణాకర్, భగవంతం తదితరులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# ఎస్ఐ స్రవంతి రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**దళిత ప్రజాసంఘాలు డిమాండ్**

పర్వతగిరి, సెప్టెంబర్, 13, (ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో మంగళ వారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లం దాస్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి మాదాసి యాకుబ్, సిఐటీయూ మండల కన్వీనర్ జిల్లా రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి దళిత ఎస్సీ కాలనీలో యువకులను మాదిగ నా కొడుకుల్లారా అంటూ కులం పేరుతో దూషించిన ఎస్ఐ స్రవంతి రెడ్డి పై తక్షణమే ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఎస్సై స్రవంతి రెడ్డిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజంలో బాధ్యతగల పోస్ట్లో ఉండి కూడా కుల దురహంకారంతో నీ దళిత యువకులను కులం పేరుతో దూషించిన ఎస్ఐ స్రవంతి రెడ్డి పై ఖమ్మం జిల్లా పోలీస్ అధికారులు వెంటనే ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఉద్యోగం నుండి తొలగించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకు ండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందని వారు గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 స వత్సరాలు పూర్తయిన కూడా దళితులపై ఇప్పటికీ దాడులు జరుగుతూనే ఉన్నాయని దళిత యువకులను కుల ం పేరుతో దూషించిన ఎస్సై స్రవంతి రెడ్డి పై ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయకపోతే దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దళిత ప్రజాసంఘాల నాయకులు తాటికాయల నరసయ్య, జేరిపోతుల భాస్కర్, జిల్లా రవి, మంద రవీందర్, చిన్నపెల్లి ఐలయ్య, చిన్నపెల్లి వెంకన్న, జంగిలి అశోక్, పోలోజు మహేష్, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన వృద్ధుడు ఇస్లావత్ హనుమనాయక్ సోమవారం రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, మాజీ అధ్యక్షులు బోనగిరి సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, నాయకులు వీరునాయక్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, బాలు, ఒంటరి అశోక్, బాబు, శివ, కర్రెద్ల రాకేష్, కొమ్మాలు, రవి, కొమురయ్య, కిషన్‌నాయక్, నర్సయ్య, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేయాలి

రాయపర్తి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త




ఈ నెల 16,17,18 తేదీల్లో జరగనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా చేయాలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నర్సింహా నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండల కే ంద్రంలోని మార్కెట్ యార్డులో మండల టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన పాలకుర్తి మండల కేంద్రంలో జరిగే జాతీయ సమైక్యత వజ్రోత్సవ భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆదేసానుసారం తెలంగాణ సమైక్యత వజ్రోత్స వాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహి ంచాలన్నారు. హైదరాబాద్ బంజారా భవన్, ఆదివాసీ భవన్ ప్రారంభ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని విజయవంతానికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పిఎసీఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, జక్కుల వెంకట్ రెడ్డి. పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బేట బాబు, ఉండటి సతీష్, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రామ్ చందర్, యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గాజులపాటి నర్మదా, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశి, ఐనవోలు డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, టీఆర్ఎస్వీ అధ్యక్షుడు సత్తూరి నాగరాజు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ ఉస్మాన్, కుందూరు యాదగిరి, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

పర్వతగిరి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త

జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జడ్పికోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డి, ఎంపిటిసి సంతోష్‌కుమార్, స్థానిక సర్పంచ్ మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఎంపివో శ్రీనివాస్, సర్పంచ్, ఎంపిటిసిలు కార్యదర్శులకు అవగాహన సదస్సులో పాల్గొన్నారు



# సంతు సేవాలాల్, కొమురం భీం భవనాల ప్రారంభోత్సవ వేడుక పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, (ప్రభాతవార్త, సెప్టెంబర్13:



అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసుకున్న సంతు సేవాలాల్ బంజారా భవన్, కొమురం భీం ఆదివాసీ భవన్‌లను ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్న సందర్భంగా ప్రారంభోత్సవ వేడుక పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతోపాటు గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎంపీలు, జడ్పీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై స్రవంతి రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలి

అశ్వాపురం, సెప్టెంబర్13, (ప్రభాతవార్త.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి దళితులను కులంపేరుతో దూషించిన ఎస్సై స్రవంతిరెడ్డి వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు, ఎంఎస్పి నియోజక వర్గ నాయకులు ఇసంపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా చదువుకొని, రాజ్యాంగం ద్వారా ఉన్నతపదవి చేపట్టి, ఎస్సీ కాలనీకి చెందిన యువకులను కులంపేరుతో దూషించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. మాదిగలకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

రాయపర్తి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త



గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రాయపర్తి మండలం పెరికేడు, కోత్తురు గ్రామాల లబ్ధిదారులు అయిన పట్ల సోమయ్య, సిరిమల్ల లక్ష్మయ్యకు తెలంగాణ ప్రభుత్వం ను ంచి మంజూరు అయిన తాడిపత్రి, వంట సామగ్రి, నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, రైతు బంధు డైరెక్టర్ మందటి సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ చిన్నల తార శ్రీ రాజబాబు, పాల్గొన్నారు.

# మిరప నారు దొంగతనం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**రూ.12వేలకు పైగా నష్టం**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామశివారులో పోసిన మిరప నారును గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. బాదితుని కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన పెండ్లి మల్లయ్య అనే రైతు తనకు ఉన్న చేనులో మూడు ఎకరాలకు సరిపడా మిరప గింజలకు కిలోకు రూ.8వేల చొప్పున కొనుగోలు చేశాడు. గత 25 రోజుల క్రితం చేనులో మిరప గింజలను నారుకోసం పోయడం జరిగింది. సోమవారం సాయంత్రం కురిసిన వర్షాలతో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తన చేనులో ఉన్న ఒక ఎకరంకు సరిపడ మిరప నారును దొంగతనం చేసినట్లు తెలిపారు. దీంతో సుమారు రూ.12వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాదిత రైతు తెలిపారు. మిరపనారు దొంగతనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయనున్నట్లు రైతు వివరించారు.



# ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకంలో బీసీలకు కటాఫ్ మార్కులు తగ్గించాలి

*నయీమ్ నగర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*



ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకంలో బీసీలకు కటాఫ్ మార్కులు తగ్గించాలని, బీసీల వ్యతిరేకి కేసీఆర్‌ను గద్దె దింపుతాం అని బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జి ఆరేగంటి నాగరాజు హెచ్చరించారు. మంగళవారం కేయూ గేట్ ఎదురుగా బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జి అరెగంటి నాగరాజు ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ విద్యావంతుల వేదిక జిల్లా ఇన్‌చార్జి రాజుగౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా బీసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని, ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకంలో బీసీ నిరుద్యోగులు కటాఫ్ మార్కులు తగ్గించాలని లేనియెడల బీసీల తడాఖ మునుగోడు ఉప ఎన్నికలలో చూపిస్తామని, కేసీఆర్ బీసీ నిరుద్యోగులపైన మొండివైఖరి మానుకుని బీసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపడుతామని, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రజాక్షేత్రంలో తిరగనీయబోమని హెచ్చరించారు. అలాగే ఎస్సీ,ఎస్టీ పేదలకు ఏవింగా అయితే ఎస్ఐ, కానిస్టేబుల్ నిరుద్యోగులకు కటాఫ్ మార్కులు తగ్గించారో అదేమాదిరిగా బీసీ నిరుద్యోగులకు కటాఫ్ 40మార్కులు తగ్గించాలని బీసీ విద్యార్థి సంఘం పక్షాన డిమాండ్ చేయడంజరిగింది. ఈ ర్యాలీకి మద్దతుగా మహాజన్ సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మందకుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లసంపత్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్, పంజాల మధు, జ్ఞాని, గుర్రంవెంకటేశ్, శివ, సందీప్, అశోక్, మధు,కళ్యాణ్, రమేష్, మహేష్, క్రాంతికిరణ్, రాజు,కృష్ణ పాల్గొన్నారు.

## యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*



వివిధ యూనివర్శిటిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను తక్షణమే రెగ్యులర్‌చేయాలని కోరుతూ మంగళవారం అసెంబ్లీలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను యూనివర్శిటి కాంట్రాక్టు అధ్యాపక జేఏసీ నాయకులు కలిశారు. ఆగస్టు నెలలో వరంగల్‌పర్యటనకు వచ్చిన సీఎం ఇచ్చిన హామీ మేరకు కొన్నిసంవత్సరాలుగా అన్నిఅర్హతలు కలిగి యూనివర్శిటి నియమ నిబంధనలకు తగిన విధంగా పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్‌ప్రొఫెసర్స్‌ను రెగ్యులర్ చేయడం కోసం ప్రక్రియను వేగవంతం చేయాలని ఈసందర్భంగా కోరగా కేటీఆర్ సానుకూలంగా స ్పందించినట్లు తెలిపారు. అలాగే ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావును,విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రిని కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా యూనివర్శిటిలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల వేతన పెంపు, రెగ్యులరైజేషన్ గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం దృష్టికి తీసుకపోయి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈసందర్భంగా చొరవచూపిన ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బండ ప్రకాష్, నర్సంపేట ఎమ్మెల్యేపెద్దిసుదర్శన్‌రెడ్డి, అధ్యాపక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పరుశరాం, జేఏసీ చైర్మన్ పి.కరుణాకర్‌రావు, ప్రధాన కార్యదర ్శి డాక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ సాధురాజేష్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఇటీవల బీజేపి పార్టీలో చేరిన వరంగల్ తూర్పు నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కేంద్ర పర్యాటక మంత్రి జి. కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం ఇరువురు పుష్ప గుచ్చాలు శాలు వాలతో ఆత్మీయంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో చేరిన తర్వాత మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రిని కలవడం జరిగిందని అలాగే వరంగల్ తూర్పులో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, తదితర అంశాలపై మంత్రితో చర్చించి వారి బీజేపి నాయకులు తాబేటి వెంకట్ గౌడ్, కందిమల్ల మహేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్

*పోచమ్మమైదానం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మహానగరం తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని 80 ఫీట్ల రోడ్ వద్ద గల పద్మాలయ సిమెంట్ షాపు ఎదురు గల్లీలో నూతన సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా సహకారంతో డివిజన్‌లోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని ముఖ్యంగా స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీలు డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అంతేకాకుండా డివిజన్ అభివృద్ధికి సమాయ సహకారాలు అందిస్తున్న నగర మేయర్ గుండు సుధారాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీసత్యనారాయణ, తౌటి శ్రీనివాస్, డివిజన్ ముఖ్య నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులని కులం పురుతో దూశించిన ఎస్సైని సస్పెండ్ చేయాలి

*ఖిలావరంగల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎస్సై స్రవంతి రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి పోలీస్ ఉద్యోగం నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా ఏకలవ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావంలో ఇంటర్నేషనల్ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి దళిత కాలనీలో వినాయక చవితీ నిమజ్జనం రోజు దళితులు వినాయకుని నిమజ్జనం ఊరేగింపు చేస్తుండగా అక్కడికి వచ్చిన నేలకొండపల్లి మహిళా ఎస్సై స్రవంతి రెడ్డి దళితులను కులంపేరుతో దూషించికుంటూ వారిపై దాడిచేయడం రెడ్డి అహంకారపు తత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక బాధ్యతగల పోలీస్ అధికారిగా ఉండీ పోలీస్ యూనీఫాంలో ఇలాప్రవర్తించడం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటని దీనిపై వెంటనే ఈ రాష్ట్ర హోం మంత్రి స్పందించి ఎస్సై పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వరంగల్‌జిల్లా ఇంటర్నేషనల్ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్‌ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్సైపై చర్య తీసుకోని ఎడల తెలంగాణ రాష్టంలో దళిత గిరిజన ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తాయని ప్రభుత్వాన్నిహెచ్చరించారు.




## ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీసీ విద్యార్థులపై సవతితల్లి ప్రేమ తగదు

### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్

*హన్మకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ వ్రాత పరీక్షల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కట్ ఆఫ్ మార్కు తగ్గించి, బీసీలకు తగ్గించకపోవడం బీసీలను అణిచివేసే కుట్రలో భాగమే అని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అన్నారు. ఇటీవల కేవలం బీసీ విద్యార్థులకే కట్ ఆఫ్ మార్కులు తగ్గించినందున ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఖండించాయి. దానితో ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో కేవలం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కట్‌ఆఫ్ తగ్గిస్తాం అని ప్రకటించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సమానంగా బీసీలకు కటాఫ్ తగ్గించకపోవడం చాలా అన్యాయమన్నారు. బీసీ పిల్లలకు పోలీస్ ఉద్యోగ ప్రవేశ పరీక్షల్లో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సమానంగా బీసీ విద్యార్థులకు కటాఫ్ మార్కులు తగ్గించుకుంటే టిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అక్రమ సిలెండర్లు పట్టివేత కేసు నమోదు

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



హన్మకొండ జిల్లాలోని నయిమ్‌నగర్ కేయూసీ క్రాస్, భీమారం, హసన్‌పర్తి ప్రాంతాలల్లోని హోటల్స్, చికెన్ సెంటర్స్‌పై ఆకస్మిక తనిఖీ చేసి అక్రమంగా వాడుతున్న 75 సబ్సిడీ సిలిండర్లను సీజ్ చేసి ఆరుగురిపై కేసులను నమోదు చేసినట్లు ఇట్టి తనిఖీల్లో వసంతలక్ష్మి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనుమకొండ ఆధ్వర్యంలో డిప్యూటి తహసీల్దార్ జీ.రమేష్, యం.కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పోషక మాస వారోత్సవాల అవగాహణ కార్యక్రమం

*ఎల్కతుర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషక మాస వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. ఈ పోషక వారోత్సవాలకు మండల స్థాయి అధికారులతో పాటు ఐసీడీఎస్ బీమదేవరపల్లి సీడీపీఓ హాజరవుతరాన్నారు. వీరితోపాటు గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు గర్భవతులు బాలింతలు కిషోర బాలికలు పాల్గొంటారన్నారు.

## సమరశీల పోరాటాల ఫలితమే పోడు సమస్య పరిష్కారం

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అమ్జద్ పాషా

*ములుగు టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

సీపీఎం పార్టీ సమరశీల పోరాటాల ఫలితంగా పోడు భూముల పరిష్కారానికి 140 జీఓ విడుదల అయిందని, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అమ్జద్ పాషా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం 2006లో వచ్చినప్పటినుండి పోడు సాగుదారులను సమీకరించి సమరశీల పోరాటాల ఫలితంగానే పోడు భూముల సమస్యకు పరిష్కారం దొరికిందని అన్నారు.ఈ సమావేశంలో స్వామి,నాయకులు రత్నం ప్రవీణ్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అనిర్వచనీయం



**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకమైనదని పురుషులతో సమానంగా ప్రత్యేక్ష ంగా పరోక్షంగా పోరాటంలో భాగస్వాములు అయ్యారని ఆ త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైక్య ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా డివిజన్ స్థాయి సదస్సును సంఘం డివిజన్ అధ్యక్షురాలు జన్ను జమున అధ్యక్షతన నర్సంపేటలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాగసుధ మాట్లాడుతు మోడీ, కేసీఆర్ పాలనలో హింస వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయని మహిళా రక్షణ చట్టాలు ఉన్నా అమలుకు నోచుకోవడం లేదని ఆనాడు బ్రిటీష్ నైజాంలకు వ్యతిరేకంగా తిరగబడి పోరాడిన మహోద్యమ నాయకులు ఆరుట్ల కమలాదేవి, మద్దికాయల లక్ష్మక్క మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ లాంటి మహిళలకే కాక యావత్ తెలంగాణ సమాజానికి ఉద్యమ ప్రేరణకు ఆదర్శంగా నిలిచారని వారి స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం అణచివేతకు వ్యతిరేక ంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మహిళలు నడుము బిగించారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా డివిజన్ నాయకులు నకినబోయిన భవాని, గణిపాక బిందు, అప్సర, స్వరూప, రాజమ్మ, రజిత, పద్మ, లక్ష్మి, కేతమ్మ, నారాయణ విశ్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**నెక్కొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



ఉరివేసుకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. తాళ్లూరి మల్లికార్జున్(39) అనే వ్యక్తి రాత్రి సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుడికి 12 సంవత్సరాల క్రితం వివాహం జరగగా గత కొన్ని రోజుల నుంచి భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో భార్య 8 నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్థాపం చెందిన మల్లికార్జున్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి లక్ష్మయ్య, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుద్ఘాతంతో గొర్రెలు మృతి



నెక్కొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో ఐదు గొర్రెలు మృతిచెందిన సంఘటన మండలంలోని నాగారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మధ్యబోయిన కుమారస్వామి అనే రైతు తనకున్న గొర్రెలను సమీపంలో రేకులషెడ్డులో ఉంచాడు. ప్రమాదవశాత్తు అందులో ఉన్న ఐదు గొర్రెలకు విద్యుత్ షాక్ తగలగా మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. సుమారు 50వేల రూపాయల నష్టం వాటిల్లిందని కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంటుకు అంబేద్కర్ పేరు ప్రతిపాదన హర్షణీయం



నెక్కొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కొత్త పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయించిన కేటిఆర్ ప్రతిపాదన హర్షణీయమని తెరాస ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదునూరి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రమేష్ మాట్లాడుతూ నేడు అసెంబ్లీ సమావేశాల్లో కొత్త పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పురపాలక, శాఖల మంత్రి కేటిఆర్ శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టడం గొప్ప పరిణామమన్నారు. అంబేద్కర్ గొప్పదనం గురించి కేసిఆర్ చాలా సార్లు చెప్పారని గుర్తు చేశారు. దేశానికి దార్శనికతను చూపిన వ్యక్తి అంబేద్కర్ అని కేటిఆర్ కొనియాడారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆయన తెలిపారు. అంబేద్కర్ చూపిన బాటలోనే తెలంగాణ సర్కారు నడుస్తోందని మంత్రి కేటిఆర్ తెలిపారన్నారు.

## గుడి నిర్మాణానికి దాతలు విరాళాలు

ఖానాపురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకొదండ సీతారామచంద్ర స్వామి రామాలయం, రాజరాజేశ్వరి, శివాలయం నిర్మాణానికి ధర్మరావుపేట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గుడి నిర్మాణానికి దాదాపుగా ఒక కోటి 65లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. మన ఊరు మనగుడి కార్యక్రమం చేపట్టి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి విరాళాలు సేకరిస్తున్నాన్నారు. దాతలు కల్పన రమేష్, లావణ్య వెంకటేశ్వర్లు, చందునాయక్, జానిమియాతో పాటు తదితరులు విరాళాలు అందించారని ఈ కార్యక్రమంలో నడిపెల్లి రాజేశ్వర్‌రావు, జన్ను సమ్మయ్య, కొనకటి రాజు, పుట్టయ్య, కుమారస్వామి, సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం

### మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13:

సింగరేణి యాజమాన్యం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని తమ ప్రతిభను చాటి సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన మంగళ వారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన నియర్‌బై ఏరియా టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడారు. స్నేహపూర్తి వాతావరణంలో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శిస్తూ క్రీడా ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీహరి, బి.రామేశ్వర్‌రావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన రేగా

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13:

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును మంగళవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్. పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పినపాక నియోజకవర్గంలోని పలు సమస్యలపై చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించినట్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌ను కోరినట్లు ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, అభివృద్ధికి అవసరమైన నిధులు త్వరలోనే మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ గిరిజన ప్రజల పోడు పరిష్కారానికి సీఎం కేసీఆర్ నూతనంగా ప్రవేశపెట్టిన జీవో నెం.140 విడుదల చేసిన సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు ఆదివాసీ గిరిజన ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్ ప్రసవాల గదిని, చికిత్స పొందుతున్న రోగిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే నాణ్యమైన వైద్యం ఉచితంగా మందులు, రవాణా సైకర్యం కేసిఆర్ కిట్ పారితోషికం ప్రభుత్వం అందేవిధంగా చేస్తుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు కరోనా వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు రాకుండా ప్రజలకు తగు సూచనలు సలహాలు సిబ్బంది ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ప్రార్ధనలాలస, ఆకాంక్ష, హెచ్ఇవో సాంబయ్య, హెచ్‌వి మేరి, సిహెచ్‌వో వాణి, స్టాప్ నర్సు సబిత, నరేష్, సూపర్‌వైజర్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## నట్టల మందు చిన్నపిల్లలకు వేయించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



నట్టల మందు చిన్నపిల్లలకు వేయించాలని డాక్టర్ ప్రార్ధన లాలస అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులుపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు ఏఎన్ఎంలకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15న నట్టల మందు పంపిణి కార్యక్రమం జరుగుతుందన్నారు. నట్టల మందు ఒక్క సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు వేయించాలన్నారు. నట్టల మందు వేయిస్తే చిన్నపిల్లల ఎదుగుదల ఉంటుందన్నారు. నట్టల మందు వేయిస్తే వాంతులు, విరేచనాలు రావన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకాంక్ష, హెచ్ఇవో సాంబయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ శ్రీదేవి, సిహెచ్‌వో మేరి, హెచ్‌వి వాణి, సూపర్‌వైజర్ రవీందర్, స్టాప్ నర్సు సబిత, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, అరుణ, స్వరూప, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో రికార్డుల తనిఖీ

నల్లబెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం, శనిగరం, గోవిందాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలోని రాష్ట్ర ఆడిట్ అధికారులు రికార్డులు తనిఖీ చేశారు. స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ అధికారి రాంరెడ్డి సంబంధిత శాఖ సీనియర్ ఆడిటర్ సత్యనారాయణ ఆడిట్ తనిఖీ చేశారు. ఈ నివేదికలను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. వీరి వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి టీనేజిలో అనగా 13 నుండి 19 సంవత్సరాలలోపు పాజిటివ్ థింకింగ్‌ను అలవర్చుకుంటే లక్ష్య సాధనలో ముందుంటారని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా.ఎర్ర విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల ప్రత్యేకాధికారి సునిత అధ్యక్షతన టిట్రేడ్ సంస్థ ఆధ్వర్యంలో మానవ వ్యక్తిత్వ వికాసం పెరుగుదలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ్‌కుమార్ మాట్లాడుతూ మానవ మెదడు 130 గ్రాములు ఉంటుందని ఇందులో అనవసరమైన విషయాలను, సంఘటనలను నింపకుండా టింక్ టాంక్‌గా ఉపయోగించుకుంటే అనేక రకాల సహసోపేత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. దీంతో పోటీ ప్రపంచంలో తట్టుకునే శక్తి సామార్ధ్యాలు అనర్గలంగా వస్తాయన్నారు. ఇంగ్లీష్‌పై పట్టు సాధించి తాను చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు గొప్పపేరు తీసుకురావడంతో పాటు ఆటో గ్రాఫ్ ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. నాకు ఉద్యోగం కావాలి అని వెతకడం కంటే పలువురికి ఉద్యోగాలు ఇచ్చాను అనే స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పదో తరగతి జీపీఏలో ఎక్కువ మార్కులు సాధించిన బాలికలకు, ఇంటర్‌లో ఎక్కువ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటి రాజనీతి శాస్త్ర ప్రొఫేసర్ డా.బి.లక్ష్మీనారాయణ, సామాజిక కార్యకర్త బట్టు సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, ఉపాధ్యాయ సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అక్టోబర్ 16న ఏఐటియుసి జిల్లా మహాసభలు

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

### జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్

*ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :*

అక్టోబర్ 16 న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో బండి నరసయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలన్నీ తొలగించి కార్మిక సంక్షేమం విస్మరించే విధానాలను అవలంభిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు సిఎం కేసిఆర్ ప్రకటించి ఇంత వరకు జీవో విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. పెంచిన జీతాలను వెంటనే అందించాలని, విద్యార్థులకు అందించే గుడ్డును ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. అంగన్‌వాడీ, ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఏ ప్రభుత్వ రంగ సంస్థ మిగులదని, మతాన్ని రెచ్చగొట్టి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మతతత్వ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కొమురయ్య, రాజు, ఐలయ్య, కొండయ్య, రమ, ప్రమీల, మణెమ్మ, ఒదెలు, శ్రీనివాసరావు, కుమార్, సంపత్, నాసర్, రాంబాబు, రఘు, కనకయ్య, శివరాజ్, కిష్టయ్య, బిక్షపతి, సారయ్య




## సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరంలాంటిది

### మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్

### సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ములుగు జడ్పీటీసీ సకినాల భవాని

*ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంలాంటిదని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జీ కుసుమ జగదీష్ ఆదేశానుసారం ములుగు మండలంలోని 11 మందికి సిఎంఆర్ఎఫ్ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షల 12 వేలు విలువ చేసే చెక్కులను జడ్పీ కార్యాలయం వద్ద అందజేశారు. సిఎం కేసిఆర్ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. జడ్పీటీసీ సకినాల భవాని మాట్లాడుతూ ఎలాంటి విపత్తులు వచ్చిన ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసి నిధులు వెచ్చిస్తుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రామ్ నాయక్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కోగిల మహేశ్ మండల యూత్ అధ్యక్షులు బైకాని సాగర్, టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాపా, ఎంపీటీసీలు దేవరనేని స్వామిరావు, గొర్రె సమ్మయ్య, సర్పంచులు దాసరి రమేశ్, రూప్ సింగ్, మైనార్టీ నాయకులు రాజా హుస్సేన్, అంకూస్, నాయకులు అమర్ సింగ్, వార్డు సభ్యులు బలుగూరి నవీన్, మాదం సాగర్ పాల్గొన్నారు.



## మున్సిపాలిటిగా ములుగు పట్టణం

### హర్శం వ్యక్తం చేస్తున్న ములుగు ప్రజలు

### బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నవైనం

### కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపి టిఆర్ఎస్ కార్యకర్తలు

*ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

ములుగు పట్టణాన్ని మున్సిపాలిటిగా ప్రకటించడంతో పాటు ఏకంగా అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండవ రోజు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశం మేరకు మున్సిపాలిటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బిల్లు ప్రవేశపెట్టగా దానిని సభ్యులంతా ఆమోదించారు. ములుగు మేజర్ గ్రామం గ్రామపంచాయతీగా ఉండగా, ములుగు జిల్లా కావడంతో జిల్లా రూపు రేఖలు మారిపోయాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలో చాలా ప్రాంతాలు నీట మునిగి ప్రజలు నానా ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు జిల్లా పర్యటనకు వచ్చి ములుగులో బస్ డిపో ఏర్పాటు, ములుగు పట్టణాన్ని మున్సిపాలిటిగా మార్చుతానని ఆయన ప్రకటన చేసి పోయారు. రెండు నెలలు గడువక ముందే మున్సిపాలిటిగా మార్చడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ములుగు ను మున్సిపాలిటీగా ప్రకటించడం పట్ల టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ములుగు పట్టణంలో బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.



## పక్కాగా, పకడ్బందీగా ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

### ముగిసిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం

### సమర్ధవంతంగా బోధించిన ఆర్పీలు

### శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### క్వాలిటి కోఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి

*ములుగు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

విద్యార్థులకు ఉత్తమ విద్యనందించేందుకు ప్రభుత్వం విద్యాశాఖ ఆధర్యంలో ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్వాలిటి కోఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. బండారుపల్లి గురుకుల పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులకు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులకు రెండు రోజుల పాటు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు అభ్యసన ఫలితాలు, మదింపు పర్యవేక్షణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ టాంజరిన్ అనే యాప్ వినియోగం గురించి తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన ఫలితాలు ఏ విధంగా ఉన్నాయో ఎలా మదింపు చేయాలో అనే అంశాలపై ప్రతి ఒక్కరు ఈ శిక్షణలో అవగాహన పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ ఏ. విజయమ్మ, ఎంఈఓలు, నోడల్ ఆఫీసర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ కోకిల శ్రీరంగం, లావుడియా రమేష్, తాటిదేవి వరప్రసాద్, మాతంగి మధు, బి. శ్రీనివాస్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ శిక్షణా తరగతుల్లో టాంజరిన్ ఆప్ పై సీనియర్ ఆర్పీ కోకిల శ్రీరంగం ఆధ్వర్యంలో ఆర్పీలు శిక్షణార్థులకు అవగాహన కల్పించారు.



## అసెంబ్లీ సాక్షిగా అక్రమ అరెస్ట్‌లు

### --- అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ వెళ్లిన సాధన సమితి నాయకులు

### --- ఎమ్మెల్యే సీతక్క, దాస్యం వినయ్ భాస్కర్, టీజేఏస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం లకు వినతిపత్రాల అంజేత

### --- మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులను అభినందించిన కోదండరాం

*ములుగు టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం సాధన సమితి నాయకులు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని శాంతి యుతంగా ఉన్నత ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇది వరకే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అందించగా, మంగళవారం శాసనసభ ప్రతినిధుల క్వార్టర్స్‌కి వెళ్లి ములుగు ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సాధన సమితి నాయ



కులు సీతక్కతో మాట్లాడుతూ మల్లంపల్లి మండల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాల్సిందిగా కోరారు.అనంతరం ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌ను, తర్వాత టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం లను సాధన సమితి నాయకులు కలిసి మండల ఏర్పాటు ఉద్యమ ప్రయాణంపై సుదీర్ఘమైన చర్చ చేశారు.

--- మల్లంపల్లి మండల సాధన సమితిని అభినందించిన కోదండరాం

అనంతరం కోదండరాం మాట్లాడుతూ ఈ కాలంలో ఊరుకోసం నిరంతరంగా కొట్లాడుతున్న సాధన సమితి నాయకులకు,వీళ్లకు మద్దతు పలుకుతున్న సంఘాలను అభినందించారు.అవసరమైతే టీజేఎస్ తరుపున వీరి ఉద్యమానికి క్రియాశీలకమైన మద్దతుతో పాటు రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మార్చేందుకు సహాకారం అందిస్తామని, మండలం ఏర్పాటు చేయాలని కోరారు.

**--- అసెంబ్లీ సాక్షిగా అరెస్టులు**

మల్లంపల్లి మండల ఏర్పాటు అంశాన్ని ముఖ్యమంత్రికి తెలియజేయాలన్న ఆకాంక్షతో శాంతియుతంగా అసెంబ్లీకి బయలు దేరిన సాధన సమితి నాయకులైన గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, సంపత్,వనపాకల దిలీప్, పొనుగాటి రవి, ఎడ్ల అనిల్ రెడ్డి, తోటకూరి శ్రీకాంత్, అల్లెపు రాజు, గాజు అజయ్ లను అక్రమంగా అరెస్ట్ చేసి గోషామహల్ స్టేషన్‌కు తరలించారు.

## ఆశా వర్కర్లకు చీరెలు పంపిణీ

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*

గోవిందరావుపేట మండల పరిధిలోని చల్వాయి గ్రామంలో ఆశా వర్కర్లకు మంగళవారం చీరలు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వంకుట్ల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య , టీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాం పూరచంద గర్‌లు ఆశాలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ ప్రసాద్, టీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి , సంజీవ, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గుండె శ్యామ్, మద్దెల అయిలు మల్లు, వెంకన్న, బొడిగే రఘులు పాల్గొన్నారు



# పటిష్టవంతంగా పని చేస్తున్న షీ టీమ్స్


జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్‌రూరల్, ప్రభాతవార్త**
జిల్లా పరిధిలో షీ టీం బృందాలు అధికారుల పర్యవేక్షణలో పటిష్టవంతంగా పని చేస్తున్నాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నాయన్నారు. రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు,విద్యా సంస్థల పరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారన్నారు. మహబూబాబాద్, తొర్రూరు సబ్‌డివిజన్ల పరిధిలో షీటీం పోలీసులు ఆశాఖ పనితీరుపై బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, ముఖ్య కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడి పని చేస్తున్నారని, వారు పని చేసే రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారన్నారు. అలాంటి వారికి షీ టీమ్ ్స ఎల్లప్పుడు అండగా నిలుస్తూ ధైర్యాన్ని ఇస్తాయన్నారు. అవగాహన కార్యక్రమాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని, షీ టీమ్‌లు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజాదరణ పొందుతున్నాయన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగడాలను వీడియో రికార్డు చేయడంతోపాటు కొన్ని సందర్భాల్ల కేసులు సైతం నమోదు చేస్తున్నామన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112, లతో పాటు 9844318888, 7901142009 వాట్సా ప్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. బస్టాండ్‌లు, పాఠశాలలు, కళాశాలల వద్ద మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలన్నారు. జిల్లా పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో కూడా మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా సంస్థల వద్ద షీటీంల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఫిర్యాదు దారుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఒక షీటీం పని చేస్తున్నదని, ఇప్పటి వరకు 145 చోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా షీటీం బృందం ఇప్పటి వరకు 361 ప్రాంతాలు సందర్శించిందని ఎస్పీ పవార్ తెలిపారు.

# టెన్నిస్, షటిల్ పోటీలను ప్రారంభించిన సింగరేణి జీఎం



**భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో రీజినల్ లెవల్ టెన్నిస్, షటిల్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జీఎం శ్రీనివాసరావు హాజరై ప్రారంభించటం జరిగింది. మంగళవారం జరిగిన పోటీలలో సింగిల్స్ విభాగంలో ఆకుల శ్రీనివాస్ ప్రథమ స్థానంలో, డి దేవేందర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. డబుల్స్ విభాగంలో ఏ శివప్రసాద్, జి కిరణ్‌కుమార్‌లను ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం విజయప్రసాద్, అధికార ప్రతినిధి శివకేశవరావు, క్రీడల గౌరవ కార్యదర్శి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, నాయకులు కొక్కుల తిరుపతి, మోటపలుకుల రమేష్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాఠశాల అవరణలో మందు సీసాలు

**పెద్దవంగర,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాల... అక్కడ మనల్నీ అడిగేదెవరని భావించిన కొందరు మందుబాబులు విద్యాలయాన్ని ధాబాగా మార్చేయడంతో మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు షాక్ అయ్యారు. ఎక్కడ చూసిన మద్యం సీసాలు, ఆహార పదార్థాల వ్యర్థాలు కనిపించడంతో కంగుతిన్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని పోచంపల్లి గ్రామం మధ్యలో ప్రభుత్వ పాఠశాల ఉంది. ఇద్దరు ఉపాధ్యాయులతో ఈ పాఠశాల నడుస్తోంది. మంగళవారం యధావిదిగా పాఠశాల ప్రారంభం కాగా ముందు రోజు రాత్రి కోందరు స్థానిక యువకులు అడిగేవారుండరని , బేంచీలు , కుర్చీల కోసం వెతుక్కోనక్కర్లేదని భావించిన కోందరు మందుబాబులు మద్యం బాటిళ్లు, తీనే పదార్థాలతో చేరుకున్నారో ఏమోగాని పీకలదాకా తాగి ఖాళీ బాటిళ్ల, వ్యర్థాలు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు.మంగళవారం ఉదయం ఎప్పటిలా పాఠశాలకు వచ్చిన విద్యార్థులు అక్కడి పరిస్థితి చూసి కంగుతిన్నారు. విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లారు.విషయం తెలిసి సమీపంలోని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలకు చేరుకున్నారు. మందుబాబుల ఆగడాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పోలిసులు వారిని పట్టుకుని తగు చర్యలు తీసుకోవాలని, దీనివల్ల మరేవరు ఇటువంటి పని చేయరాదని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు ఆ బాటిళ్లను తిసి చెత్తకుప్పలో పడేశారు. ఇకనైన ప్రజాప్రతినిధులు, అధికారులు చోరవ తిసుకొని పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వారు కోరుతున్నారు.



# బిల్లులు రావడం లేదనే సమస్యను పరిష్కరించాలి : ఏపిడి దయాకర్



**నెల్లికుదురు,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**
ఉపాధిహామీ కూలీలకు బిల్లులు రావడం లేదనే,సమస్యను త్వరగా పరిష్కరించాలి ఏపిడి దయాకర్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని రత్తిరాతండలో ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన బృహత్ పల్లె ప్రకృతివనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... మొక్కలు పెట్టడంతోపాటు సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎవేన్యు ప్లాంటేషన్‌లో అక్కడక్కడ 2వేల మొక్కల వరకు చనిపోయాయని, వాటి స్థానంలో నూతన మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు.ఉపాధిహామీ కూలీలకు నపనులు చేసినప్పటికి డబ్బులు రావడం లేదనే విషయంపై మాట్లాడుతూ...ఉపాధిహామీ కూలలకు ఇదివరకు ఉన్నటువంటి పోస్టల్ అకౌంట్లు పనిచేయకపోవడం వలన కూలీలకు డబ్బులు వారివారి అకౌంట్లలలో పడ్డప్పటికి వారిరాకుండ స్తబ ్దంగా ఉంటున్నాయన్నారు. ఈ క్రమంలో ఉపాధిహామీ కూలీలు గమనించి, పోస్టాఫీసుల్లో అకౌంట్లు కాకుండా, బ్యాంక్‌లో ఉన ్న అకౌంట్లను వారివారి ఖాతాలు జాయింట్ చేసుకున్నట్లైయితే ఇలాంటి పరిస్దితి రాకుండా ఉంటుందన్నారు. ఇప్పటికై నాల్గువేల ఉపాధిహామీ కూలీల అకౌంట్ల సమస్యలను సరిచేస్తూ తగ్గిస్తూ, 2వేల వరకు తీసుకొచ్చామని త్వరలో అందిరి అకౌంట్లను కూడ సరిచేసి ఉపాధిహామీ కూలీలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మాధవి, ఉపాధిసిబ్బంది, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు పునరావాసం పరిహారం అందజేత



## కాపురం, తాడిచర్ల నిర్వాసితుల హర్షం

## కలెక్టర్, ఆర్డీఓకు కృతజ్ఞతలు తెలిపిన నిర్వాసిత కమిటీ

**మల్హార్‌రావు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
టియస్ జెన్‌కో ఉపరితల బొగ్గు గని క్రింద గృహాలు కోల్పోయిన మండలకేంద్రమైన తాడిచర్ల మరియు కాపురం గ్రామాల నిర్వాసితులకు మంగళవారం జిల్లాకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కాపురం, తాడిచర్ల భూనిర్వాసితులైన 268మందికి ఒకొక్కక్కరికి రూ.7.61లక్షల పునరావాస పరిహారం చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన నిర్వాసితులకు న్యాయం జరిగేలా సంపూర్ణ చర్యలు తీసుకుంటామని త్వరితగతిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీని నిర్వాసితులకు అందజేస్తామని సుప్రీం కోర్టుల మార్గదర్శకాల ప్రకారం ప్రతి కుటుంబానికి 2గుంటల భూమి, సిసి రోడ్లు, పాఠశాలలు తదితర వాటికి అవసరమైన భూకేటాయింపులు చేస్తామని భూనిర్వాసితులకు సంబంధించి గతంలో మైనర్లుగా ఉండి ప్రస్తుతం మేజర్లు అయిన 71మంది లబ్దిదారులకు రూ.2లక్షల చొప్పున పరిహారం అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.

### ఎట్టకేలకు పునరావాస నిరీక్షణకు తెర

2010లో ఉపరితల బొగ్గుగని కింద కోల్పోయిన తాడిచర్ల, కాపురం గ్రామాల్లోని గృహాలకు పరిహారం ఇచ్చి పునరావాస ప్యాకేజీ కోసం 12యేండ్లుగా అనేక ఇబ్బందులు పడుతూ పునరావాసం కోసం దశాబ్దకాలంగా నిరీక్షణ అనంతరం ప్రస్తుత కలెక్టర్ భవేశ్ మిశ్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎట్టకేలకు మోక్షం లభించింది. మంగళవారం నిర్వాసితులకు పునరావాసం అందడంతో నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ నిర్వాసితుల పక్షాన కలెక్టర్ భవేశ్ మిశ్రాకు, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిగా ఆదివాసీ గిరిజన గ్రామమైన కాపురం, తాడిచర్ల గ్రామంలో పాక్షికంగా గృహాలు కోల్పయిన ఎస్సీ, ఎస్టీలకు ఎన్నో యేండ్లుగా ఎదరుచూసినా న్యాయం జరుగలేదని, ప్రస్తుత కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డిలు బాద్యతలు స్వీకరించి నిర్వాసితులకు న్యాయం జరిగేలా కృషి చేశారని అన్నారు.

ఈసందర్భంగా కలెక్టర్, ఆర్డీఓను శాలువాతో సత్కరించారు. నిర్వాసితులు తమకు వచ్చిన పునరావాస ప్యాకేజీ డబ్బులను వృధాగా ఖర్చు చేయకుండా పొదుపు చేసుకోవాలని నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు, తాసీల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, జెన్‌కో ఎస్ఈ తిరుపతయ్య, ఏఎమ్మార్ కంపెనీ ప్రతినిధి మల్లేష్, మూర్తి, భూనిర్వాసితులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన చైర్ పర్సన్

**భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డులో మంగళవారం సీసీ రోడ్ల పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి ప్రారంభించారు. ఎంఎల్ఎం గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలతో స్థానిక కౌన్సిలర్ ఎడ్ల మౌనిక ఆద్వర్యంలో రూ. 4.40 లక్షల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకుల మదుకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆకుదారి మమత, పానుగంటి హారిక, నాయకులు పుష్ప, సమీరా, రహీం, అంబాల నర్సయ్య, ఇర్ల స్వామి, శ్రీను, బొందయ్య, పర్వతాలు, పాపయ్య పాల్గొన్నారు.



# పన్నుల సేకరణను వేగవంతం చేయండి

## జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి.ప్రావీణ్య



**పోచమ్మమైదానం, ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో పన్నుల సేకరణలో వేగం పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి. ప్రావీణ్య మంగళవారం సర్కిల్ వారీగా జరిగిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరగిన సమావేశంలో పన్నుల సేకరణ, ఓటీ ఎస్, భువన్ పురోగతి, పెండింగ్ ఫైల్స్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి బల్దియా పరిధిలో రూ. 88.31 కోట్ల పన్ను వసూలులక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం రూ. 35.78 కోట్లు వసూలుచేశారని, ప్రతి ఆర్ఐల వారిగా పక్షం రోజులకు పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, అంతే కాకుండా ప్రభుత్వం అక్టోబర్ 31 వరకు కల్పించిన వన్ టైం స్కీం అవకాశాన్ని నగర పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా బడా బకాయిదారులు 90% వడ్డీ మాఫీతో పన్ను చెల్లించ్చుకొనేల వారిలో చైతన్యం కల్పించి పన్నులను పర్యవేక్షించి నివేదించాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది కొత్త గృహాలను గుర్తించి అసెస్‌మెంట్ రివైజ్డ్ టాక్స్ వేసే బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సిటీజన్ చార్టర్‌ను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు ఆస్తికి సంబంధించిన పేరు మర్పిడి, బైఫర్కేషన్, కొత్త అసెస్‌మెంట్ తదితర విజ్ఞప్తులను, ఈ వినతులు, ఇతర సమస్యలను గడువులోగా పరిష్కరించేలా రెవెన్యూ ఆఫీసర్లు, ఉప కమీషనర్‌లు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమీషనర్ అనిస్‌ఉర్ రషీద్, ఉపకమీషనర్ జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఐటీ మేనేజర్ రమేష్, ఆర్ఓలు సుదర్శన్, యూసుఫోద్దీన్ శ్రీనివాస్, శహజాది బేగం, తదితరులు పాల్గొన్నారు.




# సాధన పుస్తకాన్ని కేటీఆర్‌కు బహుకరించిన మెట్టు శ్రీనివాస్

## పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
హైదరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాల సందర్భంగా సమావేశాలకు విచ్చేసిన టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, రచించిన సాధన పుస్తకాన్ని బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు సాదన బుక్ రచయిత, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌ను ఎంతో ఆప్యాయంతో అభినందిస్తూ భవిష్యత్తులో ప్రజలను చైతన్య పరిచేవిధంగా మరెన్నో పుస్తకాలు రచించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వరంగల్‌తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ ఎస్సై డేవిడ్

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ నగర పోలీస్ కమీషనర్ తరుణ్ జోషి ఉత్తర్వుల మేరకు అడిషనల్ డీసీపీ పుష్ప రెడ్డి, ఏసీపీ మధుసూదన్ ఆదేశానుసారం వరంగల్ ట్రాఫిక్ సీఐ బాబులాల్ ఆధ్వర్యంలో ఎస్సై సిలువేరు డేవిడ్ పోచమ్మమైదానం జంక్షన్‌లో, ఎంజీఎం సెంటర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి పలువురు మందుబాబులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ట్రాఫిక్ ఎస్సై డేవిడ్ తెలిపారు. ముఖ్యంగా మైనర్ బాలబాలికలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇచ్చిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలుతప్పవని అంతేకాకుండా వాహనాలపై వస్తున్న క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి నెంబర్ ప్లేటు, సంబంధించిన పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రస్తుత కాలంలో జరుగుతున్న ప్రమాదాలలో ఎంతో మందికి యాక్సిడెంట్‌లు జరిగి అంగవైకల్యంతో భాదపడుతున్నారని, అంతేకాకుండా కొందరు జీవితాలు కూడా కోల్పోయారని వాళ్లలా మీ కుటుంబంలో ఇంటి పెద్దదిక్కును కోల్పోకూడదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సహకరించాలని ఎస్ఐ సిలువేరు డేవిడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మల్లక్‌పల్లిలో ఉచిత వైద్యశిభిరం

## శిభిరాన్ని ప్రారంభించిన సర్పంచ్‌మునిగల రాజు




**ధర్మసాగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
మండలంలోని మలక్ పల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిభిరాన్ని స్థానిక సర్పంచ్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగాల రాజుముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునిగాల రాజు మాట్లాడుతూ బిషప్ ఉడుముల బాల పేదల కోసం అనేక కార్యక్రమాలుచేస్తున్నారని, మెడికేర్ ఆస్పత్రి ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. మల్లక్‌పల్లిలో కూడా ప్రత్యేక ఉచిత వైద్యశిభిరం ఏర్పాటుచేసినందుకుగాను సర్పంచ్ రాజు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చిన్నప్ప రెడ్డి, రాంగోపాల్ వర్మ, నజీయా, రుబీనా, వారి బృందం ప్రణయ్, దేవేందర్, ల్యాబ్ టెక్నీషియన్ కాధిర్, సాయి బాల వికాస శౌరిలమ్మ, ఎంపీటీసీ భీమ్‌రెడ్డి కరుణాకర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అనుపమ, వార్డు మెంబర్లు, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ తాటికాయల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

**ఖిలావరంగల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



34వ డివిజన్ శివానగర్ ఎస్‌బిఐ లైన్ మూల మలువు వద్ద నున్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌కుచుట్టూ ఉండాల్సిన ఇనుప జాలిని ఎవరో దుండగులు తొలగించి తీసుకుపోయారు ట్రాన్స్‌ఫార్మర్ లోపల పచ్చగడ్డి ఉండడంతో పశువులు లోపలికి వెళ్లి ప్రమాదం భారిన పడే అవకాశం ఉందని నిత్యం మందుబాబులు దీని పక్కన కూర్చొని మద్యం తీసుకుంటుంటారు. ఏదైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది పక్కనే బ్యాంక్ ఉన్నందున ఈ ప్రదేశం రద్దీగా ఉంటుందని జరగరాని సంఘటన ఏదైనా జరగొచ్చు విద్యుత్ అదికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కుచుట్టూ ఇనుప జాలి ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నపం చేస్తున్నారు.

# గ్రామ సమస్యపై పట్టించుకోని అధికారులు

## పిర్యాదులు చేసినా చర్యలు తీసుకోని దామెర పోలీసులు

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కౌకొండ గ్రామస్తులు



**నడికూడ,ప్రభాతవార్త:**
నెలలు గడిచినా గ్రామ సమస్య పరిష్కారం కావడం లేదని నడికూడ మండలంలోని కౌకొండ గ్రామస్తులు ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొందరి స్వలాభం కోసం చెరువు శిఖంలో మొరం పోసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ చెట్లను తొలగించారని అధికారులకు పోలీసులకు గ్రామస్తులు పిర్యాదులు చేసినా ఫలితం లేదని గ్రామస్తులు మండి పడుతున్నారు. చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని దీనిపై ముదిరాజ్ కులస్తులు చర్యల కోసం అదికారులకు పిర్యాదులు కూడా చేయడం జరిగిందన్నారు. చెరువు విస్థీర్ణం తగ్గడం వల్ల ఉపాది కోల్పోతున్నామని ఎమ్మెల్యేకు కూడా పిర్యాదు చేయడం జరిగిందన్నారు.గ్రామ సమస్యపై పలువురు గ్రామస్తులు మహ్మద్ రఫీ,ముక్కెర సురేష్ గౌడ్, పూరెళ్ళ భాస్కర్, మేకల రఘుపతి, మేకల రవి, గోల్కొండ మోహన్, గోల్కొండ చిన్ని, బుర్ర రవి,మాచర్ల జగన్,పాలడుగుల కుమారస్వామి, అల్లె నరేష్, మాట్లాడుతూ గ్రామ సమస్యపై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత ్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు పెట్టి చెట్లు నాటుతుంటే కొందరి స్వలాభం కోసం చెట్లను తొలగిస్తున్నారని అన్నారు. గ్రామానికి చెందిన లేదెళ్ళ ప్రసాద్‌రావుకు చెందిన ముగ్లురు కుమారులైన వెంకటేశ్వర్లు నందకిషోర్, జీవన్‌కుమార్‌లు వారి తండ్రి మరణానంతరం అదికారుల అనుమతులు లేకుండా కొన్ని వందల ఏళ్ళ కింది నుండి ఉన్న చెరువు శిఖంలో మొరం పోసి ఖబ్జాకు యత్నం చేస్తున్నారని ఆరోపించారు వేణుగోపాల్ రావు వ్యవసాయ భూమిలో 20 వేప చెట్లు తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి చేసినా ఎస్సై పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారులకు పిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ప్రభత్వ అధికారులు దొరలకు భానిసలుగా మారుతున్నారని అన్నారు. ఉన్నతాదికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పాలియేటివ్‌కేర్ వైద్యాధికారిగా అన్వేష్ నియామకం



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం వరంగల్‌లో పాలియేటివ్ కేర్ వైద్యాధికారిగా డాక్టర్ ఏ అన్వేష్ నియామకం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ కే. వెంకటరమణ తెలిపారు. అనంతరం నియామక పత్రాలను డాక్టర్ అనంతుల అన్వేష్‌కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ వరంగల్‌లో పాలియేటివ్ కేర్ వైద్యాధికారిగా నన్ను నియమించినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చంద్రకళ, సీనియర్ అసిస్టెంట్స్ త్రివేణి, రాధిక డీపీఓ అర్చన, పాల్గొన్నారు.

జనగామ వార్త

## గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలి

### - ఎంపీవో సుధీర్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
స్టేషన్‌ఘన్‌పూర్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ శివునిపల్లి గ్రామంలో ప్రత్యేకాధికారి ఎంపీవో ఎన్.సుధీర్‌కుమార్ అధ్యక్షతన గ్రామసభ




నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ సభలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాభివృద్ధికి కొన్ని తీర్మాణాలు చేశారు. అందులో గ్రామాల్లో సీసీరోడ్డునిర్మాణం, సైడ్‌కాలువలు, ఫ్లైఓవర బ్రిడ్జి నుంచి రైల్వేస్టేషన్ మెయిన్‌రోడ్డు వరకు మిషన్‌భగీరథ పైపులైన్ వేయుట, చెత్తసేకరణకు ట్రాలీ ఆటో ట్రాక్టర్ డబ్బా కొనుగోలు, ఫాగింగ్ మిషన కొనుగోలు, తెలంగాణ క్రీడా మైదానం ఏర్పాటు, జీపీ సిబ్బంది వేతనాల పెంపు, హరితహారంలో మొక్కలు నాటుట మొదలగు అంశ్యాలపై తీర్మానం చేయడం జరిగింది. అలాగే ఈనెల 16నుంచి 18వరకు నిర్వహించే జాతీయ సమైక్యత వజ్రత్సో వాలు, బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై తీర్మానం చేయడం జరిగింది. ఈసభలో వార్డు సభ్యులు భూర్ల విష్ణుమూర్తి, ఎంపీటీసీ భూర్ల లత, గుర్రం రాజు, పంచాయతీ కార్యదర్శి కె.చిరంజీవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఆసరాగా నిలిచిన పారమిలటరీ సైనికులు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
మండలంలోని తాటికొండ గ్రామంలో రొడ్డబాబు అనే వ్యక్తి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు అకాల మృతిచెందారు. అదేవిధగా రొడ్డ బాబు భార్య అనారోగ్య కారణాలతో రెండునెలల క్రితం చనిపోయింది. ఇద్దరి మృతితో వారి కుమార్తె, కుమారుడు అనాథలుగా మిగిలారు. ఈవిషయాన్ని పీఎంఈఎస్‌పారా మిలటరీ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షులు శ్రావణ్, జిల్లా అధ్యక్షులు సంపత్ ఆదేశానుసారం వేల్పుల కిరణ్, ఒగ్గుల కళ్యాణి బాధ్యత తీసుకుని పారామిలటరీ సొసైటీ గ్రూపులో తెలియచేశారు. ఈ మేరకు సైనికులు స్పందించి చిన్నారులకు రూ.15వేలు, 50కిలోల బియ్యం అందించారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే స ్పందించి అనాథలైన చిన్నారుల పూర్తిభాధ్యత తీసుకుని వారికి ఒక మార్గం చూపించి వారి భవిష్యత్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాల్గవ వార్డుసభ్యురాలు మారపాక పద్మనాగరాజు, చాడ రాజ్‌కుమార్, మారపాక మనో హర, అశోక్, అజం ఉబ్బని రాజు, మగ్గంకృష్ణంరాజు, పట్లరజిను పాల్గొన్నారు.



## ఈటెలను అసెంబ్లీలో ఉండకుండా చేయడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనం

### - బీజేపీ రాష్ట్రనాయకులు బక్కనాగరాజు యాదవ్

జనగామ టౌన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
బడుగు బలహీనవర్గాల నాయకుడిని అసెంబ్లీలో ఉండకుండా చేయడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనం అని బీజేపీ రాష్ట్రనాయకులు బక్కనాగరాజు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. అంబేద్కర్ మీద చర్చ జరిగే సందర్భంగా బడుగు,బలహీనవర్గాలకు రాజ్యాధికారం రావాలని కోరుకున్నటువంటి అంబేద్కర్ మీద చర్చ జరుగుతున్న సందర్భంగా బడుగు బలహీనవర్గాలకు సంబంధిచిన వ్యక్తి ఈటెల రాజేందర్‌ను అసెంబ్లీ నుంచి అకారణంగా బయటకు పంపడం అనేది ఈరోజు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం అని, ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనన్నారు. ఒక గుండాలాగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి, బాల్కసుమన్‌ల తీరుచూస్తే బలవంతంగా నువ్వు క్షమాపణ చెప్తావా లేదాఅని బెదిరింపులకు పాల్పడిన తీరును ప్రజలందరు గమనించారన్నారు. ప్రజానాయకుడు అయినటువంటి తెలంగాణ ఉద్యమకారుడు, అందరితో అప్యాయంగా ఉండేటువంటి నాయకుడు ఈటెల రాజేందర్ ఎన్నుడూ కూడా ఎవరిమీద



అనుచిత వ్యాఖ్య లు మాట్లాడనటువంటి వ్యక్తిపై ఈరోజు అకారణంగా బయటకు పంపి తెలంగాన అసెంబ్లీని అగౌరపరిచిన తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖ ర్‌రావు, తెలంగాణ మంత్రులు, తెలంగాణ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈటెల రాజేందర్ అంటే ఒక వ్యక్తి కాదని, అందరూ ఇష్టపడే వ్యక్తి బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధి ఆయన అని, ఈరోజు ప్రజాసమస్యల మీద గొంతెత్తకుండా, ప్రజల పక్షాన మాట్లడకుండా చేసేవిధానం ఇది పూర్తి నియంతృత్వ పోకడతో ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యను యావత్ తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ప్రజాగొంతుకను ఆపే ప్రయత్నం చేస్తే భవిష్యత్‌లో టీఆర్‌ఎస్‌కు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## సర్దార్‌వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

జనగామ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
బీజేపీ జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టీసీ చౌరస్తాలో నిజాం పాలన నుంచి తెలంగాణ విమోచనకై పోలీస్‌చర్య ప్రారంభించిన రోజు సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్త పాల్గొని మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా నిజాం ప్రభుత్వం ఈ దేశంలో కలవకుండా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే సందర్భంగా తన ప్రైవేటుసైన్యం అయిన రజాకార్లతో ప్రజలను పీడిస్తుంటే సర్దార్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానలో పోలీస్‌చర్య ప్రారంభించి 17 సెప్టెంబరు రోజున తెలంగాణను నిజాం నుంచి విమోచన చేశారని, ఈరోజున రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆ మహనీయున్ని స్మరించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, సౌడరమేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, యువమోర్చ జిల్లా అధ్యక్షులు మహిపాల్, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు రాంకోఠి, పట్టణ కార్యదర్శి సంపత్, గోధుమల అశోక్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి నోచని బాలాజీ నగర్ కాలనీ

### - డ్రైనేజీలు, సీసీరోడ్లు లేక కాలనీవాసుల ఇబ్బందులు

జనగామ టౌన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
జనగామ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని ఏకైక కాలనీ బాలాజీ నగర్‌కాలనీ అని బీజేపీ జిల్లాప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ అన్నారు. బాలాజీనగర్ కాలనీలోని సాన్‌మారియా స్కూల్ వెనుకవైపుగల కాలనీలో వర్షాలు ఎప్పుడు వచ్చినా ముంపుకు గురవుతూనే ఉందని, ఈ కాలనీలో సీసీరోడ్డు లేకపోవడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని,



ఇండ్లముందు బురదమయం, నీటికుంటలతో నిండిపోతుందని, అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా వారి వినే నాథుడే కరువయ్యారన్నారు. అధికారుల పనితీరు ఏవిధంగా ఉందో ఈ వార్డును చూస్తే అర్థమవుతుందని, ఇంటికి సంబం ధించిన పర్మీషన్లు, పన్నులు వసూలు చేసే అధికారులు కాలనీలో కనీస సౌకర్యాలు డ్రైనేజీలు, సీసీరోడ్డు కూడా ఏర్పాటు చేయకపోవడంతో నరకం అనుభవిస్తున్నామని, కాలనీలో నడుచుకుంటు వెళ్లదామన్నా వెళ్లలేని



స్థితిలో కాలనీ ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి సీసీరోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు కూర్చొని నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు నాగభూషణం, దర్గయ్య, లక్ష్మీ, రాంప్రసాద్, రమేష్, శేఖర్, కొండయ్య, సాగర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

పాలకుర్తి. సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న జెఎల్‌ఎంలకు ఏఎల్‌ఎంలుగా ప్రమోషన్లు వెంటనే కల్పించాలని, సబ్‌స్టేషన్‌లలో ఆపరేటర్లుగా పనిచేస్తున్న విద్యుత్ కార్మికుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని టీఆర్‌వికెఎస్ (విద్యుత్‌కార్మికసంఘం) జిల్లా అధ్యక్షుడు అల్వాల మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో టీఆర్‌వికెఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు కోట రాజలింగం అధ్యక్షతన జరిగిన స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ టీఆర్‌కెవీఎస్ విద్యుత్ కార్మికుల పక్షాన ఉండి హక్కులను సాధించుకుంటుందని తెలిపారు. విద్యుత్‌శాఖలో జెఎల్‌ఎంలుగా పనిచేస్తున్న కార్మికులను ఏఎల్‌ఎంలుగా పదోన్నతి కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పధోన్నతులతోపాటు పిఎఫ్‌ను వర్తింపచేయాలని, మెరిట్, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఏళ్లతరబడిగా సబ్‌స్టేసన్‌లలో ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఆర్టిజన్ల బదిలీలు వారు కోరుకున్న సబ్‌స్టేషన్‌లకు వెళ్లే విధంగా కృషి చేస్తామని తెలిపారు. విద్యుత్ కారి ్మకుల సమస్యల పరిష్కారంలో టీఆర్‌వికెఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, వారిని వెంటనే ఆర్టీజన్లుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఘన్‌పూర్ డివిజన్ కార్యదర్శి నాగబెల్లి ప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, సునీల్, శ్రీనివాస్, వెంకటస్వామి, సోమనాథం, యాదగిరి, బాలాజీ, రాజయ్య, సంతోష్, ఉబ్బని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# పోలీసుల లాఠీచార్జ్ దారుణం

**-విఆర్ఏల జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్**

**-ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వెల్లడి**

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

విఆర్ఏల రాష్ట్ర ఐక్య కార్యాచరణ పిలుపు మేరకు మంగళవారం ఇందిరా పార్క్ నుండి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంకు కాటారం మండలం నుండి విఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినట్లు విఆర్ఏల జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 15వేల మంది విఆర్ఏలు పాల్గొని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేశారని, శాంతియుత నిరసన కార్యక్రమంలో పోలీసుల లాఠీచార్జ్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి ఈనెల 20వరకు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఇట్టి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20వరకు రాష్ట్ర కమిటీ సూచనలతో సమ్మె శిబిరంలో కూర్చొని శాంతియుతంగా నిరసన తెలుపుతామని, ఒకవేళ మరల జాప్యం జరిగితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా జాక్ కో-కన్వీనర్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్ బొడ్డు సతీష్, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య, విఆర్ఏల సంఘ నాయకులు, విఆర్ఏలు పాల్గొన్నారు.






## ఆసరా గుర్తింపు కార్డుల పంపిణీ

*మహాముత్తారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో పాత ఫెన్షన్ లబ్ధిదారులకు కొత్తగా వచ్చిన ఆసరా గుర్తింపు కార్డులను మంగళవారం సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ లబ్ధిదారులకు పంపిణీకి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి కేసిఆర్ చొరవతో అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని 'ఆసరా' పథకం ద్వారా ఫెన్షన్‌లను అందజేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఫెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

**-మాలమహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడు ప్రశాంత్**

*కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎస్సీ కాలనీలో యువతని కులం పరుతో దూషించిన ఎస్ఐ స్రవంతి రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు చకినాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు చేపట్టాలని మాల మహానాడు యూత్ విభాగం తరపున డిమాండ్ చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు.

## కేఎల్‌పి ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేఎల్‌పిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్మికులను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మంగళవారం పరామర్శించారు. కేఎల్‌పి గనిలో గాయపడిన శ్రీనివాస్, రామక్రిష్ణ, రాజశేఖర్‌లు గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, మాదాసు సుదర్శన్ పరామర్శించారు.

## పరుగు పందెంలో జాతీయ స్థాయికి ఎంపిక

**-నిరుపేదకు చేయూతనివ్వండనీ వేడుకోలు**

*మహాముత్తారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన గుండాల అజయ్ 100మీటర్ల పరుగుపందెంలో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఆగష్టు 29, 30, 31న పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీలో గల రుద్రమ దేవి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 100మీటర్ల పరుగు పందెంలో గుండాల అజయ్ తన ప్రతిభను చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబం అవడంతో ఈనెల మధ్యప్రదేశ్ భోపాల్ ఇండోర్‌లో జరిగే క్రీడలకు 16, 17, 18న వెళ్లాల్సి ఉండగా ఆర్థికంగా లేక పోవడంతో తమను ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటున్నాడు.

## పాత వాహనాల బహిరంగ వేలం పూర్తి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



పాత వాహనాల బహిరంగ వేలం నిర్వహించి రూ. 4 లక్షల 12 వేలు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు అదనపు ఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించినట్లు తెలిపారు. బహిరంగ వేలంలో 81 మంది బిడ్డర్లు పాల్గొని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వేలంలో కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు ఏ రాములు, బోనాల కిషన్, ఇన్స్‌పెక్టర్‌లు పెద్దన్నకుమార్, జితేందర్‌రెడ్డి, ఏంటిఒ సతీష్ పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటే కులం పేరుతో దూషించడమా?**

**మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగరావు**

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతి రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి తన ఎస్ఐ ఉద్యోగం నుండి తొలగించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగరావు అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాలమహానాడు ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు కదగండ్ల యాకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మాదిగ కాలనీలో యువతని నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతిరెడ్డి మాదిగ నాకొడుకుల్లారా తమాషా చేస్తున్నారా అని కులం పేరుతో దూషించినదున ఆమెపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి తన ఎస్ఐ ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కూనమల్ల కమలాకర్, నర్సంపేట మండల అధ్యక్షుడు ఆసోద నర్సింగం, దుగ్గొండి మండల అధ్యక్షుడు ఈద విజేందర్, నెక్కొండ మండల అధ్యక్షుడు బక్కి కుమార్ నాయకులు కోడి కృష్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు ఏఐటియూసి మద్దతు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు ఏఐటియుసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన కార్యక్రమాలను చేపడుతుండగా ఏఐటియుసి నాయకులు మద్దతు పలికారు. కెటికె 1,5,6,8, ఆసుపత్రితో పాటు ఇతర ప్రదేశాల్లో నిరసన తెలిపారు. కాగా వారికి ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు జి శ్రీనివాస్, గాలిరెడ్డి, ఆసీఫ్‌పాష, చంద్రమౌళి, కరీముల్లా, మాటేటి శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, కృష్ణ, హైమద్, చిప్ప నరసయ్య, వసంత్, శ్రీనివాస్, జి తిరుపతి, రాయగట్టు, రామన్న తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు లబ్ధిదారుల వాహన పర్మిట్‌లు తీసుకోవాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం చేపట్టిన దళిత బంధు పథకంలో వాహనాలు పొందిన లబ్ధిదారులు వెంటనే వాహనాల పర్మిట్‌లను తీసుకోవాలని, లేని పక్షంలో వాహన చట్టం ప్రకారం చర్యలు తప్పవని జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ సంధాని మహ్మద్ తెలిపారు. దళిత బంధు పథకం ద్వారా పలు గ్రామాలకు చెదిన లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్లను మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా పలు రకాల వాహనాలను అందజేయగా వాటికి రవాణ శాఖ నుండి పర్మిట్‌లను పొందాలని సూచించారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రక్షణ చర్యలు చేపట్టని సింగరేణి అధికారులు

**-ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బుచ్చయ్య**

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి అధికారులు రక్షణ నియమ నిభంధనలు పాటించటం లేదని, దీంతో పలు గనులల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులలో రక్షణ సూత్రాలకు అనుగుణంగా చర్యలు చేపట్టనుందున పని స్థలాల్లో గాలి సరపడా అందనందున పలుమార్లు కార్మికులు అస్వస్థతకు, ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోయినప్పటికి పట్టించుకోవటం లేదని అన్నారు. సేఫ్టీ లేకుండా ఏ విధంగా నిర్ధేశించిన



లక్ష్యంకు చేరుకుంటామని ప్రశ్నించారు. ఈ విషయంలో గెలిచిన సంఘాలు యాజమాన్యంను ప్రశ్నించకుండా పుక్కిడి మస్టరు పడి సర్వేస్‌లో గాలికి తిరుగుతున్నారని విమర్శించారు. ఏరియాలోని కేటికే ఇటీవల ప్రమాదం సంబవించి ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. ఇందుకు అధికారుల అలసత్వం కారణమని అన్నారు. ఇప్పటికే చాలాసార్లు తెలియ చేసినప్పటికి కార్మికులకు వసతులు కల్పించటంలో యాజమాన్యం విఫలమైందన్నారు. రక్షణ విషయంలో గని మేనేజర్లు, అండర్ మేనేజర్లు, సేఫ్టీ ఆఫీసర్‌లు, వెంటిలేషన్ ఆఫీసర్లు ఎవరూ అండర్ గ్రౌండ్‌కు దిగనందున ఏ విధంగా ఉత్పత్తి జరుగుతుందని అన్నారు. రక్షణ విషయంలో ప్రకటనలకే పరిమితమైన అధికారులు నిభందనల ప్రకారం పనిముట్లు అందజేయటం లేదని, పాత సామానులతో పనులు చేయాలని ఒత్తిడి చేయటం ఎంత వరకు సమంజసమని అన్నారు. సింగరేణి సంస్థను ఓ వైపు ప్రవేట్ పరం చేస్తుండగా గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని ఆరోపించారు. ఓవర్‌మెన్‌లను సీనియర్ ప్రకారం ఓసీలకు బదిలీ చేయాలని జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అండెం రఘుపతిరెడ్డి, కాకినాడ శ్రీనివాస్, అశోక్, బి మదుకర్‌రెడ్డి, బి రాములు, కే శంకర్, సిహెచ్ గట్టురాజు, బాస్కర్, ఎం శ్రీనివాస్, బాలు, రాజయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మజ్దూర్ సెల్ కన్వీనర్‌గా వేణు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అనుబంద మజ్ధూర్ సెల్ కన్వీనర్‌గా శివనాత్రి వేణును నియమిస్తూ జిల్లా అద్యక్షుడు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తీరెడ్డి ఉత్వర్వులు జారీ చేశారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన శివనాత్రి వేణు ఆర్‌ఎస్ఎస్‌తో పాటు బీజేపీలో పలు భాద్యతలను నిర్వర్తించారు. క్రమశిక్షణతో పాటే నిబద్దతతో పని చేయటంతో పాటు పార్టీ విస్తరణ కోసం పని చేసినందున గుర్తించిన జిల్లా అద్యక్షుడు ఈ పదవిలో నియమించారు. తన నియామకంకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



సింగరేణిలో గత కొంత కాలంగా పని చేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని, అదే విధంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈనెల 9 నుండి సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా సింగరేణి ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులు మంగళవారం టీ విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారి నిరసనకు ఉద్యోగులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో రమేష్, సాగర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలిన విఆర్‌ఏలు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

విఆర్‌ఏ జేఏసి పిలుపు మేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 250 మంది విఆర్‌ఏలు మంగళవారం తరలివెళ్లారు. ఇందిరా పార్కు నుండి సీఎం ఇచ్చిన హామీ మేరకు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 51 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమంను చేపట్టారు. డిమాండ్లను పరిష్కరించని పక్షంలో రాష్ట్ర రాజదానిలో నిరసన తెలిపేందుకు తరలివెళ్లారు. నాయకులు పకిడే రాజయ్య, బందెల జితేందర్, తరాల రమేష్, ఏనుగు రాజు, సతీష్, రాజు, కర్ణాకర్, రజిత, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

## రమేష్‌ను సన్మానించిన టీజీఏ నాయకులు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్రరమేష్‌ను తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ జిల్లా కమిటి ఆద్వర్యంలో మంగళవారం శాలువా కప్పి సన్మానం చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో టిజీఏ నాయకులు ఆవుల దేవేందర్, రాజశేఖర్, రాజుకుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.




## కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యం

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*

సింగరేణి పరిశ్రమలో కార్మికుల శ్రమను యాజమాన్యం దోచుకుంటుందని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్నేళ క్రితం బీఐఎఫ్ఆర్‌లోకి వెళ్లిన సింగరేణి పరిశ్రమను సింగరేణి కార్మికులు ఎంతో శ్రమతో పని చేసినందున కొన్నేళ్ల నుండి లాభాలు వస్తున్నాయని ఇందులో యాజమాన్యం గొప్పతనం ఏమి లేదని అన్నారు. భూగర్భంలోకి దిగి ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహించే నల్ల సూర్యులు దేశానికి వెలుగులను ఇవ్వటం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఏళ్లు గడుస్తున్నా కార్మికులను మాత్రం శ్రమదోపిడి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వేలాది కోట్లు లాభాలను అర్జిస్తుంటే టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నిధులను మళ్లించి వారి ప్రాంతాల్లో అభివృద్ది చేసుకోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సింగరేణిలో వాస్తవ లాభాలను ప్రకటించకుండా జాప్యం చేయటం సరికాదన్నారు. వాస్తవ లాభాలను ప్రకటించకుండా కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్న యాజమాన్యం తీరు పట్ల గట్టయ్య అభ్యంతరం తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రత్నం కిరణ్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాబు, జయశంకర్, నామాల శ్రీనివాస్, కలకోటి లింగయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రమేష్‌కు ఘన సన్మానం

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌ను సింగరేణి అధికారులు, కార్మిక సంఘాలకు చెందిన నాయకులు మంగళవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్ఓటుజిఎం రుద్ర విజయప్రసాద్‌లతో పాటు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శివకేశవరావు పాల్గొన్నారు. అదే విధంగా గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు కొక్కుల తిరుపతి, రత్నం సమ్మిరెడ్డి, మోట పలుకుల రమేష్ , పర్స శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంతాపం ప్రకటించిన అప్పం కిషన్

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

గణపురం మండల కేంద్రంలో సింగరబోయిన ఐలయ్య అనే రైతు అనారోగ్యంతో చనిపోగా మంగళవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భూషణ ఐలయ్య, మల్లేష్ యాదవ్, రాములు, సమ్మయ్య, గట్ల శ్రీను, రాజేందర్ పాల్గొన్నారు.



# లాభాల కోసం కార్మికులపై శ్రమ దోపిడి

*భూపాలపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

లాభాల కోసం కార్మికులపై పెట్టుబడిదారులు శ్రమదోపిడికి పాల్పడుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంపేటి రాజయ్య ఆరోపించారు. మంగళవారం సంఘటిత, అసంఘటిత కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ప్రవేట్ పెట్టుబడిదారుడు తన సంస్థల్లో అధిక లాభాలను ఆర్జించటం కోసం కార్మికులపై పనిభారం పెంచటంతో పాటు శ్రమదోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. హక్కులను కాలరాస్తూ అణచివేతలను పెంచుతూ అత్యాధునికమైన టెక్నాలజీ యంత్రాలను



ఉపయోగిస్తూ కోట్లాది ం గా పా య ం ల న ం పొం ద ం త ం న్నా డ ని ఆరోపించారు. పెట్టుబడిదారులు లాభపడటం అంటే కార్మిక వర్గంను ప్రజలను ప్రకృతి సంపదను పలు రకాలుగా కొల్లగొట్టడం జరుగుతుందన్నారు. గత రెండు దశాబ్ధాల క్రితం సింగరేణి ప్రాంతంలో పోరాటాల ద్వారా బదిలీ కార్మికులు పరి ్మనెంట్ కావటం, కాంట్రాక్ట్ కార్మికుల, భూములు కోల్పోయిన నిర్వాసితులు పర్మినెంట్ కార్మికులుగా మారటం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అసంఘటితరంగ కారి ్మకులు, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ కార్మికులు ఇలా అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. తెలంగాణ వచ్చి ఏడు ఏళ్లు గడుస్తున్నా పేదల బతుకులు, కాంట్రాక్ట్ కార్మికుల వేతలు తీరలేదన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రవేట్ రంగం అనేది ఉండదని, అన్ని రంగాలను ప్రభుత్వంలో కలిపి వారి జీవితాలను బంగారు మయం చేస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదని ధ్వజమెత్తారు. సింగరేణి ప్రాంతంలో సంఘటిత, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరిని ఏకం చేసి హకు ్కలను సాధించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని కంపేటి రాజయ్య అన్నారు.

# కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లకోసమే వాడుకోజూస్తున్నాయి

### తెలంగాణ సాయుదరైతాంగ పోరాట త్యాగాలను

### కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లకోసమే వాడుకోజూస్తున్నాయి

### సిపిఐ జిల్లాకార్యదర్శి విజయ్‌సారది

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తెలంగాణ రైతాంగసాయుదపోరాటంను ఓట్లకోసం వాడుకోజూస్తున్నాయి ఈ విషయంలో తెలంగాణ ప్రజానికం అప్రమత్తంగా ఉండాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లాకార్యదర్శి విజయ్‌సారది కోరారు. ఈ నెల 11నుండి 17వతేదీవరకు తెలంగాణ సాయుదపోరాట వారోత్సవాలు జరపాలని తెలంగాణ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో బాగంగా జిల్లాపార్టీ అద్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుదపోరులో అమరులు అయిన పెరుమాండ్లసంకీసలో అమరులకు నివాళ్లులు అర్పించి జీబుజాతను అపార్టీ జిల్లాకార్యదర్శి జెండాఊపి ప్రారంబించారు. అట్లనే తెలంగాణ సాయుదపోరులో బయ్యారం మండలంలో23మంది నైజాం తుపాకితుటాలకు నేలకొరిగిన అమరులను స్మరించుకుని నాటి త్యాగాలను విజయ్‌సారది వివరించాడు. ఈ తెంగాణ సాయుదపోరులో 4వేల500వందలమంది ప్రాణాలు కోల్పోగా మహబూబాబాద్ జిల్లాలో పెరుమాండ్లసంకీసలో 20మందిని తుపాకులతో కాల్చిచివరికి వరిగడ్డిలో వేసి నిప్పుపెట్టిదహనంచేశారని అట్లనే బయ్యారం మండలంలో 23మందిని చంపారని ఈ అమరులత్యాగాలను నేటితరాకిని తెలియజెయ్యడం కోసమే అదేవిదంగా ప్రజలను చైతన్యవంతులుగా చెయ్యలనే ఉద్దేశంతో ఈ జీబుజాతాను చేపట్టి గ్రామాలలో సభలు ఏర్పాటుచేసి వివరిస్తున్నామని అందుబాగంగానే బయ్యారంలో కూడా నాడు పోరాడి అమరులత్యాగాను చెబుతున్నామని తెలిపారు అయితే తెలంగాంఎణ సాయుదరైతాంగ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని కాని అసలు తెలంగాణ రైతాంగసాయుదపోరాటంతో సంబందంలేని బిజెపి దీనిని తనకు అనుకూలంగా ఓట్లకోసం వాడుకోజూస్తున్నదని దీన్ని హిందు ముస్లీంల మద్య జరిగిందనే రీతిలో చిత్రీకరిస్తున్నది కాని నిజాం వ్యతిరేకపోరులు హిందుముస్లీంలుకలిసి పోరాడటమేగాక నిజాంతుటాలకు వేలాదిమంది బలైనారని తెలిపారు. ముఖ్దూంమొహిద్దీన్ బద్దంఎల్లారెడ్డి కంచర్ల బుచ్చిమల్లు రావినారాణరెడ్డిఎదురోడ్డిపోరాడి నారని అన్నారు. బిజెపికి తెలంగాణ సాయుదపోరుతో గాని దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కూడా సంబందంలేదని అన్నారు తమ మాత్రుసంస్థయైన అర్ఎస్ఎస్ కార్యాలయంపై 2002వరకు జాతీయజెండానే ఎగురవెయ్యలేదని గుర్తుచేస్తూ అబద్దాలను ప్రచారంచెయ్యడంలో బిజెపి దిట్టాఅని నేరుగా అమిత్‌షాయేనే తమ కార్యకర్తలకు తమ శత్రువులపై ఎంతటి తప్పుడు ప్రచారమైనా చెయ్యలని చెబుదున్నాడని ఇటీవల ములాయంసింగ్‌ను తనకొడుకు అఖిలేష్ కొట్టాడని సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారంచేశారని చివరికి అదిఫేక్‌అని తేలిపోయిందని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తారని ఏలాటి సిద్దాంతం లేని బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు .ఇక టిఅర్ఎస్ కూడా అదికారంలోకి వచ్చి8ఏండ్లుగడిచినా తెంగాణ సాయుదరైతాంగపోరాటంను గుర్తించని రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని ఇప్పుడు గుర్తుకువచ్చిసెప్టెంబరు 17ను జాతీయసమైక్యదినంగా జరపాలని పిలుపినిచ్చింది దీనిలోని మర్మం తెలియనంత అమాకులు తెలంగాణ ప్రజలుకాదని, ఈ తెలంగాణ సాయుద రైతాంగ పోరాటంనుఈరెండు పార్టీలు అంటే బిజెపి టిఅర్ఎస్‌లు కేవలంఓట్లకోసమేననిఅన్నారు. అందుకే చరిత్రను వక్రీకరిస్తు బిజెపి నిజస్వరూపం ప్రజలకు వివరించడంతో పాటు అసలు అపోరులో ప్రజలకు,ఎవ్వరునాయకత్వం వహించారు. ఎందుకు ప్రజలు తిరగబడ్డారు రజాకార్లఅగడాలు నిజాం,బారతప్రభుత్వం వద్దలొంగిపోయిన తర్వాత బారతమిల్ట్రీచేసిన అరాచకాలు ఎంతమందిని చంపారు. అనే వాస్తవ విషయాలు నాటి చరిత్ర నేటి తరంకు తెలియజెయ్యడం కోసమే ఈ తెలంగాణ సాయుదపోరాటవారోత్సవాలు జరుపుతున్నామని అన్నారు బయ్యారం మండలంకేంద్రంలోని నిజాం రాక్షస తుటాలకు అశువులు బాసిన అమరులకు నివాళ్లులు అర్పించారుఈకార్యక్రమంలో గార్లమండల వైస్‌యంపిపిరాష్ట్రకమిటిసభ్యుడు కట్టెబోయిన శ్రీను, నాదెండ్లపద్మ, కాంతి, సారికశ్రీను ,కళింగరెడ్డి, చింతకుంట్లవెంకన్న పెరుగుకుమార్ నవీన్, చారి తదితరులు ఉన్నారు.




## నియంతృత్వ పాలనకు అంతం

*జఫర్‌గడ్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

తెలంగాణలో నియంతృత్వ పాలనకు అంతం జరుగుతుందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఏడుతరాల



నిజాం రాక్షస పాలనకు అంతం పలుకుతూ నాటి హోంశాఖ మంత్రి ఉపప్రధాని సర్ధార్ వల్లభాయ్‌పటేల్ సెంట్రల్ బలగాల ద్వారా ఆపరేషన్ పోలో ప్రారంభం చేసిన రోజు పురస్కరించుకుని చరిత్ర కలిగిన అంతటి గొప్ప రోజున బీజేపీ జాఫర్‌గడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమహానీయుడిని స్మరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మంచిరోజులు రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తౌటిసురేష్‌గౌడ్, పులిశ్రావణ్‌కుమార్‌గౌడ్, పందిబోయిన యాదగిరి, ఇల్లందుల సారయ్య, కొండా శ్రీహరి, మహ్మద్ అఫ్జల్, కోరుకొప్పుల నరేష్‌గౌడ్, ఎదులాపురం మధన్‌మోహన్, గడ్డం లింగస్వామి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి నెరెల్ల రాజు, అబ్బురబోయిన యాకస్వామి, యుకట్ట సురేందర్, రాపర్తి వినయ్ పాల్గొన్నారు.

## సోషల్‌వెల్ఫేర్‌విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని సోషల్‌వెల్ఫేర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పస్తం పృథ్వి డిమాండ్‌చేశారు. ఈమేరకు మంగళవారం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకునేందుకు సోషల్‌వెల్ఫేర్ పాఠశాలకు వెళ్లితే విద్యార్థి సంఘం నాయకులకు ప్రవేశం లేదంటూ పాఠశాల అధ్యాపకులు నిలువరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. విద్యార్థిసంఘాలను అనుమతించకుండా పాఠశాల లోపల విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. విజిటింగ్ అవర్స్‌లో తల్లిదండ్రులను సైతం విద్యార్థులను కలిసేందుకు అనుమతించడం లేదని, పిల్లల బాగోగులు తెలుసుకునే బాధ్యత తల్లిదండ్రులకు ఉండదా అని ప్రశ్నించారు. కొంతమంది విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకునేందుకు తమ దగ్గరికి వస్తే ఉపాధ్యాయులు వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి సమస్యలు బయటకు చెప్పకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం గేట్ బయట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వజ్రోత్సవాల ఏర్పాటుపై సమావేశం

*కొడకండ్ల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సిందెరామోజీ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు ఈనెల 16,17,18 సందర్భంగా ప్రణాళికల ఏర్పాటు సమావేశం మంగళవారం నిర్వహించారు. మండలంలోని గ్రామాలు లక్ష్మక్కపల్లి, పెద్దబాయితండా, రామన్నగూడెం, బోడోనికుంట, మొండ్రాయి,గిర్నితండా, ఎంసీతండా, నీలిబండతండా, సీఎంతండా, రామేశ్వరం, పాకాలలో బుధవారం విస్తృతస్థాయి సమావేశాలకు పార్టీ మండల ముఖ్యనాయకులు హాజరవుతారని తెలిపారు. సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, కోఆర్డినేటర్లు, సభ్యులు, పార్టీ ముఖ్యసీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, మహిళ నాయకులు అందుబాటులో ఉండి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## తెలంగాణ రైతుసంఘం మండల నూతన కమిటి ఎన్నిక

*గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:*

స్థానిక మంగపతిరావు భవన్‌లో మంగళవారం తెలంగాణ రైతుసంఘం మండల నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని మండల కమిటి పెర్కోంది. ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో తెలంగాణ రైతుసంఘం ఏఐకెఎస్ మండల కార్య దర్శిగా గడ్డిపాటి రాజారావు, అద్యక్షుడిగా బొబ్బ ఉపే ందర్‌రెడ్డి, లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. వీరితో పాటు ఉపాద్యక్షులుగా ధరావత్ బుజ్జి, నాదేండ్ల కోటేశ్వరావు, ఇస్లావత్ రాము, సహాయ కార్యదర్శిగా గ ండావెంకటరెడ్డి, వంగూరి వీర భద్రం, ధరావత్‌లీల, చింత ఎల్లయ్య, ఎడ్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా గుండేటి వీరభద్రం, కాగా కమిటి సభ్యులుగా వాంకుడోత్ మోహన్, ఎర్రబోయిన రామారావు, ఇమ్మడి రామకృష్ణ,లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా కార్యదర్శి, అద్యక్షులు మాట్లాడుతు రైతు సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. బ్యాంకులో రైతుకు పాతరుణాలను మాఫి చేసి కొత్తరుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కమిటి, తదితరులున్నారు.




## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

*గార్ల, సెప్టెంబర్13 ప్రభాతవార్త:*

మందస్తుగా ఉపాద్యాయ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామకచర్యని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఉపాద్యాయ సంఘాల నాయకులు అన్నారు. యుఎస్‌పిసి మండల బాధ్యులను చలో అసెంబ్లీకి వెళ్ళనీయకుండా ముందస్తుగా



పోలీసులు అరెస్ట్ చేయడం సరియైనది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉపాద్యాయుల సమస్యల సాధన కొరకు ఉపాద్యాయ సంఘాల రాష్ట్రనాయకుల పిలుపు మేరకు ఎస్‌పిసి ఆద్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టినట్లు, ముట్టడిని విచ్చిన్నం చేయడం కోసం ముందస్తుగా అరెస్ట్ చేయడం అన్ని ఉపాద్యాయసంఘాలు ఖండిస్తున్నాయని తెలిపారు. బదిలీలు, ప్రమోషన్లు, 317జీఓలో జరిగిన అన్యాయాలను, అప్పిళ్ళను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో వివిధ సంఘాల నాయకులు మాళోత్ శివ, బాణోత్‌వీరు, గంగావత్ శివాజీ, బాణోత్ బోజ్య, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, గుగులోత్ బాలాజీ, గుగులోత్ భద్రు, మాచర్ల సుందర్‌కుమార్, మోకాళ్ళ రామచంద్రు, తదితరులున్నారు.

## వజ్రోత్సవాల సభాస్థలిని పరిశీలించిన అధికారులు

*పాలకుర్తి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

ఈనెల16న సమైక్యత వజ్రోత్సవాలుజరిగే మండల కేంద్రంలోని సభాస్థలిని మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీపీ నల్లనాగిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 16న మండలకేంద్రంలోజరిగే తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. వజ్రోత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ అశోక్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్ వి.యాకాంతరావు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు జరుపుల బాలునాయక్, విస్నూర్ ఎంపీటీసీ మాటూరి యాకయ్య, ఐబీడీఈ శ్రీకాంత్, ఏఈ గోపాల్, మండల కోఆప్షన్ సభ్యుడుసర్వర్‌ఖాన్, డి.గణేష్, శ్రీను, కరుణాకర్, సంతోష్ పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు : ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు

నెల్లికుదురు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సక్రమంగా ఉండాలంటే తప్పని సరిగ్గా 1నుండి 19సంవత్సరాల పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేం ద్రంలోని అస్పత్రిలో డాక్టర్ శ్రవణ్‌కుమార్ అధ్యక్షన ఏర్పాటు చేసిన పాఠశాలల ఎచ్ఎంల సమావేశంనకు ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి ముఖ్య అతిదులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ. ..నులిపురుగుల నివారణ కార్యక్రమం విద్యార్థుల్లో శారీరకంగా, మానసికంగా ఎదుగుదలకు నులిపురుగుల నివారణ శ్రేష్టం మని, ప్రభుత్వం సంవత్సరానికి 2సార్లు నులిపురుగుల మాత్రలు నోటిద్వార వేయడంను నిర్వహిస్తుం దన్నారు. సెప్టెంబర్ 15న నులిపురుగుల నివారణ మాత్రలు మండలంలోని అన్ని పాఠశాలల్లో అస్ప ంత్రి సిబ్బందితో ఇవ్వనున్నామని, మిగిలిపోయిన చిన్నారులకు సెప్టెంబర్ 22న పూర్తిస్థాయిలో వేయడం జరిపించి 100శాతం పూర్తిచేయనున్నామన్నారు. ఈ మాత్రలు 1నుండి 2సంవత్సరాల పిల్లలకు 1/2 (సగం)మాత్రను, 2నుండి19సంవత్సరాల పిల్లలకు 1పూర్తి మాత్రను నమిలిమింగేలా ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లితండ్రులు వారివారి పిల్లలకు తప్పని సరిగ్గా ఇప్పించాలని, పాఠశాలల్లో అయా పాఠశాలల ఎచ్ఎంలు చొరువ చూపాలని సూచించారు.



## వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

పెద్దవంగర, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జాతియ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య, జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జీసెస్ చర్చిలో చైల్డ్‌లైన్ మండలస్థాయి అద్వయిజరిబోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గంలో ఈ నెల 16వ తేదిన జరిగే జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలకు మండలం నుండి పెద్దఎత్తున మహిళలు తరలిరావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంగాన్‌వాడి సిబ్బంది, ఉపాధికూలీలు, ప్రజాప్రతినిథులు హాజరై మహిళలను తరలించాలన్నారు. ఆయ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సహాకరిం చాలన్నారు. అంతకుముందు పోషణ అభినయ, బాలల హక్కులు, బాల్య వివాహల నిర్మూలనపై చర్చించారు. ఈ తహాశీల్దార్ మాట్లాడుతూ చైల్డ్‌లైన్ -1098 ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన, బాలికలపై లైంగిక వేధింపులు మొదలగు సమస్యల పరిష్కరకు చైల్డ్‌లైన్ కృషి అభినందిస్తూ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి నిర్మలనకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, తహాశీల్దార్ రమేష్‌బాబు, ఎంపటిడివో వెణగోపాల్ రెడ్డి, ఏఎస్సై కుమారస్వామి, ఐసిడిసి సూపర్‌వైజర్ కవిత, ఏపిడి వెంకట్ ,ఏపియం నరేందర్, చైల్డ్‌లైన్ కోఆర్డినెటర్ వెంకటేశ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, ఎఫ్ఏలు ,ఏఎన్ఎంలు, ఐకేపి సిబ్బందులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## విమోచన దినోత్సవం జరుపుకోవడం హర్షనీయం

తొర్రూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవడం హర్షనీయమమని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ పెదగాని సోమయ్య అన్నారు. మంగళవారం తొర్రుర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోని సర్ధర్ వల్లభాయ్ పటేల్ విగ్రామానికి తొర్రుర్ బీజేపీ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాలు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోలిసు చర్యను అనాటి కేంద్ర హోంమత్రి ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ ప్రారంభించిన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట వ్యాప్తంగా పటేల్‌ను స్మరిస్తూ పుష్పాభిషేకం చేశామన్నారు. బీజేపీ గత కోంత కోన్ని సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరపాలని అనేక పోరాటలు ,ఉద్యమాలు చేసిందని, కేసీఆర్ సర్కర్ నియంతృత్వ నిరంకుశ పోకడలతో మజ్లిస్ పార్టీ ఒత్తిడికి తలోగ్గి ఉత్సవాలను నిర్వహించకుండా తాత్సవం చేయడంతో ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం విమోచన దినోత్సవ జరపాలని నిర్ణయం తిసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు రంగు రాములు, రామ్మోహన్ రెడ్డి, శంకర్, పూలేందర్, కుమార్, రాజేశ్, రాకుమార్, మధుసూధన్, వెంకటేశ్వర్లు, సుధాకర్, నవీన్, రాజు, భీష్మారెడ్డి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ముందస్తు అరెస్టులు

పెద్దవంగర, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు మంగళవారం ఛలో అసెంబ్లి ముట్టడి కార్యక్రమానికి వెళతారన్న ఉద్దేశ్యంతో టీఎస్‌యుటీఎఫ్, టీపిటీఎఫ్ సంఘ నాయలకులను పెద్దవంగర మండల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఉదయం 11 గంటల అనంతరం వారిని సోంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ పదమూడు జిల్లాల భార్యభర్తల బదిలీలు అన్‌లాక్ చేయాలని, 317 జివో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని, ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతు ఉపాధ్యాయ సంఘాలు కోరుతుంటే ప్రభుత్వం అరోస్టు చేయడంహేయమన్నారు. సమస్యల పరిష్కరిం చాలని తప్ప, అరెస్టులు, బైండోవర్లతో ఉద్యమాలను అణిచివేయడం సాధ్యం కాదని, ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమరపు ఐలయ్య, ఎర్ర వెంకన్న, గుర్ర శేఖర్, చిక్కాల సతీష్ ఉన్నారు.




# తొర్రూరు వార్త

## విలేకరిని పరామర్శించిన ప్రెస్ క్లబ్

పెద్దవంగర, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తొర్రుర్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న సివిఆర్ న్యూస్ విలేకరి గిరికత్తుల



శ్రీనివాస్ తల్లి ఇటివల అనారోగ్యంతో మరినించగా మంగళవారం పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల అధ్వర్యంలో అతని కుటంబ సభ్యలను పరామర్శించారు. అంతకుముందు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరమార్శించిన వారిలో అధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి, ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయక్, ఉపాధ్యాక్షుడు సదానందాం ,సభ్యులు యాకన్న, వేణు, రామ్మూర్తి, భాస్కర్, భరత్, ఐలయ్య, సుధాకర్ ,మధు, నవీన్ తదితరులు ఉన్నారు.

## ప్రతీ ఒక్కరు సత్ర్పవర్తన కలిగి ఉండాలి

### - ఏసీపీ శ్రీనివాసరావు

పాలకుర్తి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

గతంలో పోలీస్‌రికార్డుల్లో రౌడీషీట్ తెరిచిన ప్రతీ ఒక్కరు సత్ర్పవర్తనతో జీవించాలని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం



మండలకేంద్రంలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన రౌడీషీటర్లకు, కేడీలకు కౌని ్సలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ తెలిసీ తెలియని వయసులో నేరాలకు పాల్పడిన వ్యక్తులు గ్రామాల్లో ప్రజలతో కుటుంబంతో కలిసిమెలిసి ఉంటే వారి పేర్లను పోలీసు రికార్డుల నుంచి కేసులేకుండా తొలగించడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగునిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వి.చేరాలు, ఎస్ఐలు టి.శ్రీకాంత్, కొమురెల్లి రమేష్, యాకూబ్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

జఫర్‌గడ్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

జఫర్‌గడ్ మండలకేంద్రంలోని వడ్డేగూడెంకు చెందిన ఇల్లందుల నర్సింగంకు ముఖ్యమంత్రిసహాయ నిధి నుంచి రూ.19,500విలువైన చెక్కును జఫర్‌గడ్ మండల కేంద్రంలోని గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్ కుల్లరాజు మంగళవారం అందచేశారు. ఈసందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థికసాయం బాదితులకు అందిస్తుందన్నారు. ఈ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, గ్రామరైతు కోఆర్డినేటర్ కన్నసోమశేఖర్, నర్సింగం, తాటికాయల నర్సింగం, రమేష్, యాదగిరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలెక్ శిక్షణను దశలవారీగా నిర్వహించాలి

## గిరిజన ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

ఐటిడిఎ ఉపాధ్యాయులకు ఆంగ్ల మాధ్యమ భోధన విశయంలో చేపడుతున్న ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎన్‌రిచ్‌మెంట్ కోరు ్స(ఇఎల్‌ఇసి) శిక్షణను ఉపాధ్యాయులందరికీ ఒకేసారి కాకుండా దఫాలవారీగా ఇవ్వాలని గిరిజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు ఆయా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎలెక్ శిక్షణ ఇస్తున్న పట ్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నతపాఠశాల ముందు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ మాటా ్లడుతూ ఆంగ్ల మాధ్యమంపై ఇస్తున్న శిక్షణను తాము స్వాగతిస్తున్నామని, అయితే ఉపాధ్యాయులందరూ ఒకేసారి 5 రోజుల పాటు శిక్షణ కొరకు శిబిరాలకు వెళితే పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉన్నందున సగం మందికి ఒకసారి, మిగిలిన సగం మందికి రెండవసారి ఇలా దఫాలవారీగా శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. పలు కారణాల నేపథ్యంలో గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇప్పటికే విద్యా పరంగా నష్టపోయి ఉన్నారని అన్నారు. ఆశ్రమపాఠశాలల్లో ఎస్ఎలు, భాషా పండితులు, సిఆర్‌టిలకు ఐదు రోజుల పాటు సర్దుబాటు కుదరదన్నారు. సిలబస్ నష్టపోకుండా అధికారులు తక్షణమే స్పందించి శిక్షణను రెండు దఫాలుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ, ఎటిఎఫ్, టిడబ్ల్యుటియు, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుంట సూర్య నారాయణ, దారం శ్రీనివాస్, శంకర్, మోకాళ్ల వెంకన్న, ముయ్యబోయిన వెంకన ్న, బూర్కు రాకేష్‌శర్మ, దారం స్వామి, చాపల నాగయ్య



# విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సదస్సు

*గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

గూడూరు విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా మంగళవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో 20 మంది మాత్రమే తమ సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు అందజేసారు. గూడూరు విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సంస్థ ద్వారా పొందాల్సిన సేవలకు సంబంధించి పరిష్కారం అందించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేయగా కొన్ని సాధారణ సమస్యలతో కూడిన ధరఖాస్తులు మాత్రమే నిర్వాహకులకు అందడంతో వాటిని పరిష్కరించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఫోరం చైర్‌పర్సన్ పి.సత్యనారాయణ, సభ్యులు తిరుమల్‌రావు, చరన్‌దాస్, నరేందర్, ఎస్ఇ నరేష్, డిఇ సుమితాదేవి, ఎడిఇ కవిత, అకౌంట్స్ అధికారి అనిల్‌రెడ్డి, ఎఇలు ప్రణీత్, చిరంజీవి, కుమారస్వామి పాల్గొన్నారు.




# ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

జాతీయ స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీల అవార్డుల కొరకు సమన్వయంతో కృషి చేయాలని ఎంపిపి ఓలం చంద్రమోహన్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతి కార్యదర్శులు, అంగన్‌వాడీ, హెల్త్, రెవెన్యూ, ఐకెపి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ అవార్డు కొరకు సూచించిన 9 అంశాలలో పంచాయతీలు ముందుండేలా చూడాలన్నారు. జాతీయస్థాయి అవార్డు కొరకు మండలంలో కనీసం ఐదు గ్రామపంచాయతీలు ఎంపికయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఇందుకొరకు సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. అవార్డు లభిస్తే నగదు ప్రోత్సాహమే కాకుండా జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ పంచాయతిని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుకోవడమే లక్ష్యంగా పోటీతత్వంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రోజారాణి, ఎపిఓ రాజీవ్ పాల్గొన్నారు.



# వారోత్సవాల బహిరంగసభను విజయవంతం చేయాలి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

రైతాంగసాయుధ పోరాట వారోత్సవాలు ఈనెల 17న జనగామలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎంజిల్లా కార్యదర్శి వం గసభ్యులు రాపర్తి సోమయ్య కోరారు. మంగళవారం జఫర్‌గడ్ మండలకే ంద్రంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్మరణ సభ జనగామలోని ప్రెస్టన్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఈసభకు సీపీఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం 3ఏచూరి హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాట సుధాకర , జె.శ్రీను, సారంగం, కుమార్, సారయ్య, కిష్టయ్య, యాదగిరి, బాబు, బలరాం, యాకయ్య, మల్లేశం, సురేష్, జంపయ్య పాల్గొన్నారు.



# ప్రజల వద్దకు ఆర్‌టీసీ.. సమస్యలపై స్పందన

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

ఆర్‌టీసీ అభివృద్ధికి ్రపజలో తోడ్పాటును అందించాలని జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న కోరారు. మండలంలోని మేకలగట్టు గ్రామంలో ప్రజల వద్దకు ఆర్‌టీసీ అనే కార్యక్రమాన్ని డిపో మేనేజర్‌జ్యోత్స్న మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు మచ్చుపహాడ్ నుంచి సికింద్రాబాద్ ద్వారా జగదీ ్గరి గట్టువరకు బస్సునడిపించాలని, ఇక్కడి గ్రామాల ప్రజలు జగద్గిరి గుట్ట ఏరియాలో నివాసం ఎక్కువగా ఉంటున్నందున బస్సు అవసరమని కోరారు. అలాగేస్కూల్ పిల్లలకు నడిచే బస్సు సమయంలో స్వల్ప మార్పులు కోరగా డిపోమేనేజర్ వెంటనేస్పందించి పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డమీది సంధ్యాకిరణ్, ఉపసర్పంచ్ సుధాకర , ఎంపీటీసీ బానోతు బిక్షపతినాయక్, ఆర్‌టీసీ ఇబ్బంది కుర్ర సురేందర్‌గౌడ్, ముక్క పరుశరాములు, రవి, సమ్మయ్య, సికిందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.






# కటాఫ్ మార్కుల తగ్గింపుపై హర్షం

*కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త*

కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో ఎస్సీఎస్టీ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల తగ్గింపుపై తీసుకున్న నిర్ణయం పట్ల కెయు విద్యార్థి మంద ప్రవీణ్ హర్షం వ్యక్తం చేసారు. తొలుత ఓసి అభ్యర్థులకు కటాఫ్ మార్కులు తగ్గించడంతో తమకు కూడా కటాఫ్ మార్కులు తగ్గించాలని గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీఎస్టీ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని, దీనికి సానుకూలంగా స్పందించిన సిఎం కెసిఆర్ ఎస్సీఎస్టీ అభ యర్థులకు కూడా కటాఫ్ మార్కులు తగ్గిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించడం హర్షణీయమన్నారు.

# సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యునిస్టులే

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పదినుంచి17వరకు జరిగే జీపుజాత రఘునాథపల్లి మండలంలోని కోడూరు, కంచనపల్లి,



రఘునాథపల్లి, ఖిలోపురం, జాఫర్‌గూడెం, అశ్వరావుపల్లి, వెల్ది, నిడిగొండ గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పాల్గొన్నారు. సాయుధ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 17న జనగామకు సీపీఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి వస్తున్నారని ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లాకమిటీ నాయకులు భూక్య చందూనాయక్, సుంచు విజేందర్, పొదల నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లాకార్యదర్శి శివ, సీపీఎం మండల నాయకులు ఇంజ వెంకటస్వామి, మోశబోయిన అంజయ్య, దావూద్, కడారి ఐలయ్య, ఆంజనేయులు, చక్రపాణి, రవి, చంద్రయ్య,శ్రీనివాస్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సాయం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి నది పొంగిపొర్లగా గోదావరితీరాన ఉన్న వరద బాధితులలో నిరుపేదలైన 20 కుటుంబాలకు స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయాన్ని అందించారు. 20 మంది బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 3500 విలువ గల నిత్యావసర వసు ్తవులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇందారపు రామకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫండ్ ద్వారా బాధితులకు సాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిసి మెంబర్ జక్కు రవీందర్, లయన్స్ క్లబ్ బాధ్యులు పైడి మారుతి, సిరుపతి, ఇందారపు రామన్న, సంగనభట్ల దినేష్, రంగ శంకరయ్య, వెంకటేశ్వర్‌రావు, ఇందారపు రాంకిషన్, జక్కు దేవేందర్, గుడిశెట్టి రవీందర్, సంగి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైఖ్యత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**పరకాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
ఈ నెల 16 నుండి 18 వరకు నిర్వహించ తలపెట్టిన తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలో వేడుకల నిర్వహణకు పశువుల సంత, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వ్యవసాయ మార్కెట్ మైదానాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 16న పరకాల నియెజకవర్గ పరిధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరు అందులో భాగస్వాములు అయ్యే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకొని 15వేల మందితో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుండి పవువుల సంత మైదానానికి చేరుకునే విధంగా కార్యచరణ రూపొందించాలని, ర్యాలీలో పాల్గొన్న అందరికి భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేలమందితో చేపట్టనున్న ర్యాలీ సందర్భంగా రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 17న ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, ఈ నెల 18న కళాకారులకు స్వాతంత్ర్య సమరయోదులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మూడ్రోజుల పాటు జరిగే ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ జూపల్లి శివరామయ్య, సీఐ పుల్యాల కిషన్, ఎస్ఐ ప్రశాంత్‌బాబు, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత, రామకృష్ణవైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషు, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, వైస్ ఎంపిపి చింతిరెడ్డి, మదుసుధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పగలు బైక్ మెకానిక్
# రాత్రిళ్లు దొంగతనాలు

**వరంగల్ క్రైం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో పగటి సమయాల్లో బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగను కేయూసీ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. అనంతరం అరెస్ట్ చేసిన దొంగ నుంచి రూ. 20 లక్షల విలువ గల రెండు వందల ఇరవై గ్రాముల బంగారం కిలోన్నర వెండి ఆభరణాలతో పాటు రూ. 5లక్షల నగదు, ఒక ఆటో, రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు ఎల్‌ఈడీ టీవీలు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా కాశిబుగ్గ ఎస్ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన ఈరెల్లి రగు అలియాస్ కన్ను బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ దీని ద్వారా వచ్చే ఆదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడు. దీంతో నిందితుడికి వచ్చే ఆదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు, ఇందులో భాగంగానే రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇండ్ల తాళాలు పగలగొట్టి ఇంటిలోని బంగారు, వెండి నగలు, ఇతర విలువైన వస్తువలును చోరీ చేసేవాడని ఈ క్రమంలోనే నిందితుడు మొత్తం ఎనిమిది చోరీలకు ప్పాడినట్లు తెలిపారు. నిందితుడు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న మరో నిందితుడు వరంగల్ జిల్లా కాశిబుగ్గ ఎస్ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ యాకూబ్ పాషా అలియాస్ రబ్బానీతో కలిసి నాలుగు చోరీలకు పాల్పడగా నిందితుడు ఒంటిరగా మరో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్ సూచన మేరకు దర్యాప్తు చేపట్టిన కేయూసి పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేయడంతో ప్రస్తుతం పోలీసుల వద్ద అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని పోలీసులు నిందితుల కదలికలపై నిఘాపెట్టారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కొమటిపల్లి ఔటర్ రింగ్ రోడ్డు కేయూసి ఇన్స్పెక్టర్ దయాకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితుడు చోరీ సొత్తును అమ్మేందుకు గాను ఆరెపల్లి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా పోలీసులు అనుమానంతో నిందితుడి ఆటోను ఆపగా అనతు ఆపకపోవడంతో పోలీసులు అనుమానంతో నిందితుడి ఆటోను వెంబడించి పట్టుకొని ఆటో తనికీ చేయగా ఆటోలో చోరీ సొత్తును గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన చోరీలను అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన హన్మకొండ ఏసీపీ కిరణ్ కుమార్, కేయూసి ఇన్స్పెక్టర్, దయాకర్, ఎస్సైలు సతీష్, రాజ్‌కుమార్, నిసార్ పాషా, ఏఎఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్‌లు నర్సింగరావు, నిరంజన్ రావు, అహ్మద్ పాషా, కానిస్టేబుల్ సంపత్‌లను వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి అభినందించారు.

## నిందితున్ని వెంటాడి పట్టుకున్న పోలీసులు..
### పోలీసులను అభినందించిన నగర పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి





## టీచర్లపట్ల వివక్ష చూపిస్తున్న కేయూ అడ్మినిస్ట్రేషన్.!
### అక్రమ నియామకాలకు పాల్పడుతున్న వీసీ, రిజిస్ట్రార్‌లు..!!



**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త:**
కొంతకాలంగా కేయూలో పెండింగ్‌లో ఉన్న టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఎన్నిమార్లు యూనివర్శిటి వీసీ, రిజిస్ట్రార్‌లకు వినతిపత్రాలు సమర్పించినా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా టీచర్లపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ రెగ్యులర్ టీచర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్న వీసీ,రిజిస్ట్రార్లు చేస్తున్న అక్రమాలను ఎండగట్టడంలో భాగంగా కేయూ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం అసోసియేషన్ ఆఫ్ కేయూ టీచర్స్ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈసందర్భంగా అకూట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ. టి. శ్రీనివాస్, డా. మామిడాల ఇస్తారి విలేకరులతో మాట్లాడుతూ యూనివర్శిటీలో నెలకొన్నపలు టీచర్ల సమస్యలపై మాట్లాడారు. యూనివర్శిటిలో పనిచేస్తున్న ఉద్యోగులకు నోఆబ్జక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి అడ్మినిస్ట్రేషన్ సుముఖత వ్యక్తం చేయడం లేదని, సదరు ఉద్యోగి వీటికోసం కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి యూనివర్శిటీలో నెలకొందని, ప్రతీది కోర్టుద్వారా సాధించుకోవాలంటే మరి యూనివర్శిటి అడ్మినిస్ట్రేషన్ ఎందుకుఅని ప్రశ్నించారు. గత 12సంవత్సరాలనుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా కొనసాగుతున్న ఇద్దరు టీచర్లకు ఎటువంటి ఆర్డర్ లేకుండా ముందస్తు సమాచారం లేకుండా వారి జీతాలు గత రెండు నెలల నుంచి అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. చేసిన ఉద్యోగానికి జీతం ఇచ్చేహక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా కల్పించబడిందని, వెంటనే రెండునెలల నుంచి ఆపిన జీతాలను ఇవ్వాలన్నారు. అలాగే ఆర్ట్స్ కాలేజీలో సామాజిక శాస్త్ర విభాగ అధిపతిగా పనిచేస్తున్న ప్రొ. కుంట అయిలయ్యను ఎటువంటి కారణం లేకుండా హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ నుంచి ఖమ్మం పీజీకాలేజీకి బదిలీ చేశారన్నారు. ఒక ప్రొఫెసర్ హన్మకొండ లోని ఆర్ట్స్ కాలేజీలో హెడ్‌గా, ఖమ్మం పీజీ కాలేజీలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించాలని ఆర్డర్ ఇచ్చారు. ఒకే వ్యక్తి హన్మకొండ, ఖమ్మంలో ఒకేసారివిధులు ఎలా నిర్వహిస్తారని అకూట్ ప్రశ్నించింది. పదోన్నతులు ఇవ్వడంలో కూడా అలసత్వం వహిస్తున్నారని, టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. యూజీసి నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమ నియామకాలకు పాల్పడుతున్న వీసీ, రిజిస్ట్రార్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని అకూట్ డిమాండ్ చేస్తుందన్నారు. టీచర్ల సమస్యలను పట్టించుకోకుండా సమస్యలను పరిష్కరించకుండా ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే యూనివర్శిటి టీచర్లు తమ హక్కులను సాధించుకోవడానికి ఆందోళన బాట పట్టాలి వస్తుందని ఈసందర్భంగా అకూట్ అధ్యక్ష, కార్యదర్శులు హెచ్చరించారు.

## ఉన్నత లక్ష్యాలతో విద్యను కొనసాగించాలి
### జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్‌రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
ఉన్నత లక్ష్యాల సాధనే ధ్యేయంగా కస్తూర్బా గురుకులం బాలికలు తమ విద్యను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. మహబూబాబాద్‌లోని కసూర్బా బాలికల గురుకుల విద్యాసంస్థలను మంగళవారం ఆయన సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి బాలికలతో మాట్లాడారు. కసూర్బా గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు, వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్నామన్నారు. బాలికలు ఏకాగ్రతతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అందరు కూడా 10/10 జిపిఎ సాధించాలని కోరారు. అనంతరం కస్తూర్బా కళాశాలలో నిర్వహిస్తున్న తరగతులను సందర్శించి ఎంపిసి, బైపిసి విద్యార్థులతో మాట్లాడారు. వారి లక్ష్యాలను, ఆశయాలను తెలుసుకొని పలు సూచనలు చేసారు. ఎంపిసి, బైపిసి విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ కూడా అందివ్వడం జరుగుతుందని, నీట్, ఎఐట్రిపుల్ఇలకు హాజరయ్యే దిశగా విద్యార్థులు ఇప్పటి నుండే మానసికంగా సంసిద్దులు కావాలని కోరారు. కలెక్టర్ వెంట డిఇఓ అబ్దుల్‌హై, గురుకులం ఎస్ఓ భవాని, తహసిల్దార్ నాగభవాని, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో నల్లబెల్లి మాజీ ఎంపీపీ?

**వరంగల్ ప్రభాతవార్త ప్రతినిధి**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల మాజీ ఎంపీపీ సారంగపాణిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. గత రెండు రోజుల క్రితం మందమర్రికి చెందిన వేణుగోపాల్ అనే వ్యక్తికి నయీమ్‌గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలిసి పోలీసులు అరెస్ట్ చేయగా అతనిని పోలీసులు ప్రశ్నించడంతో నల్లబెల్లి మాజీ ఎంపీపీ, టి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షుడు పేరు చెప్పడంతో సారంగపాణిని సోమవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఇటీవల వేణుగోపాల్ పుట్టినరోజు కార్యక్రమాన్ని డివిజన్‌లోని ఓ మండల ముఖ్య నాయకుని సమక్షంలో జరిగినట్టుగా విశ్వసనీయంగా తెలిసింది?

## నిజాం పాలకులను తరిమిన వల్లభాయ్ పటేల్

**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
కేంద్ర మాజీ హోమంత్రి స్వర్గీయ వల్లబాయ్ పటేల్ నిజాం పాలకులను హైదరాబాద్ నుంచి వెళ్లగొట్టిన గొప్ప వ్యక్తి అని బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు అన్నారు. హైదరాబాద్ తెలంగాణను భారత్‌లో విమోచనం చేయుటకు నిజాం ప్రభుత్వం మీదకు భారత సైన్యాన్ని పంపిన రోజు అయినందున మంగళవారం వల్లబాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నర్సింహరాములు మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఇండియాలో విలీనం చేయాలని ఇండియన్ యూనియన్ ఫిక్స్అయిందని అప్పటి కేంద్ర హోమ్ మంత్రి అయిన సర్దార్ వల్లబాయ్ పటేల్ చేప్పడంతో ఆపరేషన్ పోలో పేరుతో 1948 సెప్టెంబర్ 13న చర్య మొదలైందన్నారు. ఈ ఆపరేషన్‌తో హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియాలో విలీనం చేశారన్నారు. ఇందుకు ప్రధాన కారకుడైన సర్దార్ వల్లబాయ్ పటేల్‌ను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యమైన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, రామాంజనేయులు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, శీలం సత్యనారాయణ, బిజెవైఎం అధ్యక్షులు గూడురు సందీప్, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు దామోదర్ పాల్గొన్నారు.

